05 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 98 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## గతంలో పరిపాలించిన బీఆర్ఎస్, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదు ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**
గతంలో పరిపాలించిన బీఆర్ఎస్, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, సాత్నాల మండలంలోని మాంగోర్ల, దేవిజిగూడ కు సంబంధించిన



- ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తాం
- నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- నష్టపోయిన విద్యార్థులకు భరోసా
- జలమయమైన కామారెడ్డి జిఆర్ కాలనీలో పర్యటన
- భాధిత ప్రజలతో చర్చించిన సిఎం రేవంత్

*నేను ఆనాడు చెప్పా.. ఈనాడు చెబుతున్నా.. నా సొంత నియోజకవర్గం కొడంగల్ కు ఎంత సాయం చేస్తానో.. కామారెడ్డికి అంతే సాయం చేస్తానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కామారెడ్డి తనకు సొంత నియోజకవర్గం లాంటిదని సీఎం చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి జిల్లా అతలాకుతలం అయిన విషయం తెలిసిందే. భారీ వరదకు కామారెడ్డిలోని పలు కాలనీలు నీట మునిగాయి. వేల ఎకరాల పంట వరదలకు కొట్టుకుపోయింది. వర్షం, వరదలతో అల్లాడిపోయిన వరద బాధితులను పరామర్శించేందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. వరదలకు పూర్తిగా జలమయమైన జీఆర్ కాలనీని సందర్శించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా వరద బాధితులతో మాట్లాడి.. వారి సాదకబాదకాలు తెలుసుకున్నారు.*

# కొడంగల్ ఎంతో .. నాకు కామారెడ్డి కూడా అంతే

**కామారెడ్డి,సెప్టెంబరు4( వెలుతురు):**
అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామని.. అధికారులు అప్రమత్తంగా ఉండటం వల్లే ఆస్తినష్టం జరిగినా ప్రాణనష్టం తగ్గించగలిగామన్నారు. వరదలు రాగానే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందిగా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కర్‌తో పాటు-స్థానిక ఎమ్మెల్యేలను ఆదేశించానని.. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేశానని చెప్పారు. అయినప్పటికీ ప్రత్యక్షంగా మీ సమస్యలు తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చానన్నారు. పూర్తి స్థాయి వరద నష్టంతో పాటు- మళ్లీ ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. మీ సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. వరదల్లో కొట్టుకుపోయిన విద్యార్థుల పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

- గ్రామ స్థాయి వరకు రెవెన్యూ సేవలు
- ఐదువేల మంది జీపీవోల నియామకం
- ఈనెల 5న నియామక పత్రాలు అందజేయనున్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**
గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల ( జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఇందులో భాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 5వ తేదీ సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.




# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి
- కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి
- యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి
- కామారెడ్డిలో అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**కామారెడ్డి,సెప్టెంబరు4( వెలుతురు):**
వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద




# సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

- ముబైలో కిషన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు

**హైదరాబాద్,సెప్టెంబరు4( వెలుతురు):**
ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్న కంపెనీగా ఉన్న సింగరేణి గత ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను కై-వసం చేసుకుంది. దీనికి సంబంధించిన కార్యక్రమం గురువారం ముంబయిలో



# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

- తక్షన సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి
- దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది
- కేంద్రహోంమంత్రి అమిత్ షా,నిర్మలా సీతారామన్‌లకు వినతి
- తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల

**న్యూఢిల్లీ, సెప్టెంబరు4( వెలుతురు):**
ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విప్తతుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల



నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో


# తదుపరి తరం సంస్కరణలు అవసరం

- అందుకే జిఎస్టీ సంస్కరణలకు శ్రీకారం
- హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
- గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
- ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబరు4( వెలుతురు):**



కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో



ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు



# ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తజనసంద్రం

### భారీగా తరలివచ్చిన భక్తజనం

**హైదరాబాద్,సెప్టెంబరు4( వెలుతురు):**
ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. దర్శనానికి చివరి

# జిఎస్టీ స్లాబ్‌ల తగ్గింపు

- సంస్కరణలను స్వాగతించిన బాబు, పవన్


**అమరావతి,సెప్టెంబరు 4( వెలుతురు):**
జీఎస్టీ స్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్లు-తెలిపారు. ఫలితంగా నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్య రంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయని వెల్లడించారు. ఈ నిర్ణయం



# ఎపిలో యూనివర్సల్ హెల్త్ స్కీమ్

- ఒక్కో కుటుంబానికి 25లక్షల ఉచిత బీమా
- రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా
- ఆయుష్మాన్ భారత్ -ఎన్టీఆర్ వైద్య సేవాపథకం ద్వారా అమలు
- 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు
- పిపిపి విధానంలో కొత్తగా పది వైద్య కళాశాలల ఏర్పాటు
- ఎపిఒ కేబినేట్ కీలక నిర్ణయాలు

**అమరావతి,సెప్టెంబరు4( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు




# ఢిల్లీకి వెళ్లిన మంత్రి లోకేశ్

- నేడు ప్రధాని మోడీతో సమావేశం



**అమరావతి,సెప్టెంబరు4( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి హస్తినబాట పట్టనున్నారు.. శుక్రవారం రోజు ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం కానున్నారు మంత్రి

(మొదటి పేజీ తరువాయి..)

## గతంలో పరిపాలించిన బీఆర్ఎస్, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదు ఎమ్మెల్యే పాయల్ శంకర్

కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఆదిలాబాద్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ వల్ల నేడు గ్రామాలలో సమస్యలతో సతమతమవుతు న్నాయన్నారు. గ్రామపంచాయతీలకు నిధులు రాక అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ.. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఏవి వచ్చిన భారతీయ జనతా పార్టీని గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్. పోతరాజు రమేష్. సురేష్. రోహిదాస్. తదితరులు ఉన్నారు

## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

వైభవంగా జరిగింది. కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ బలరామ్ ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్ఠాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు పొందిన గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్.జి.ఓ.సి-1 ఎక్స్ -టె-న్షన్, ఇల్లెందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూ-టె-క్ గనులు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై సీఎండీ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తజనసంద్రం

రోజు కావడంతో గురువారం సాయంత్రం భక్తులు తరలివస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాలు భక్త జనసంద్రంగా మారాయి. ముందస్తు నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బడా గణేశ్ దర్శనానికి గురువారం రాత్రి 11 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న భక్తులను మాత్రమే అనుమతించారు. శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లు చేసేయాల్సి ఉన్నందున దర్శనానికి అవకాశం లేదని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దర్శనానికి కొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో వీఐపీ దర్శనాలు నిలిపివేశారు. క్యూలైన్‌లో ఉన్న వారినే అనుమతించారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్నారు. బుధవారం తోపులాట జరిగి పలువురు స్పృహ కోల్పోయిన విషయం తెలిసిందే. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

## కొడంగల్ ఎంతో ..నాకు కామారెడ్డి కూడా అంతే

లక్షలు, పశు సంపదను కోల్పోయిన వారికి సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ధైర్యంగా ఉండండి.. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని వరద బాధితులకు భరోసా కల్పించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఇండ్లు కూలిపోయిన వాళ్లకు ఇండ్లిస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిలోని ఏ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందని పరిశీలనలో సీఎం గుర్తించారు. తాము పరామర్శించుడు మాత్రమే కాదని సాయం చేస్తామని వరద బాధితుల్లో సీఎం ధైర్యం నింపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలన్నీ వంద శాతం పరిష్కరిస్తామని చెప్పారు. ప్రైవేట్ స్కూల్ పిల్లలు నష్టపోయి ఉంటే ఆదుకుంటామని అన్నారు. వందేళ్లలో రానంత వరద వచ్చిందని, ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు నాయకులు తోడుగా ఉండాలని, భారీ వరదలకు పోచారం ప్రాజెక్టు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిందని వరద బాధితులను ఉద్దేశించి సీఎం రేవంత్ ప్రసంగించారు. పంట నష్టంపై నివేదిక రాగానే ఆర్థిక సాయం అందిస్తామని సీఎం రేవంత్ రైతులకు హామీ ఇచ్చారు. బుడిగిడ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను సీఎం పరిశీలించారు. లింగంపేట దగ్గర వరదకు కొట్టుకుపోయిన బ్రిడ్జిని సీఎం పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన విఆర్వో, వి.ఆర్.ఎ లకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని తెలిపారు. వీరి రాకతో గ్రామస్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో విఆర్వో , విఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామ పరిపాలనాధికారులను నియమిస్తున్నామని ప్రకటించారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చేనెల మొదటివారం నాటికి అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7వేల మందికి శిక్షణ ఇవ్వడం అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయ్యాయని లో 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తిచేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించడం జరిగిందన్నారు.

## జీఎస్టీ స్లాబ్‌ల తగ్గింపు

పేదలకు వరంగా, అభివృద్ధి కారకంగా ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజంలోని వేర్వేరు వర్గాలకు, ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందని చెప్పుకొచ్చారు. జీఎస్టీ స్లాబ్స్ తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందనలు తెలియచేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సవరణలపై ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ఇప్పుడు జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా తదుపరి తరం సంస్కరణలను ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు పవన్ కల్యాణ్. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల ఆరోగ్య సంరక్షణకు ఇది గణనీయమైన ఉపశమనమని చెప్పుకొచ్చారు. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు భారం లేకుండా ఉంటు-ందని వెల్లడించారు. పేదల భవిష్యత్తును మరింత వృద్ధి చేయడాన్ని తాను ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.

## ఢిల్లీకి వెళ్లిన మంత్రి లోకేశ్

లోకేష్.. యోగాంధ్ర నిర్వహణపై ప్రధానికి వివరించనున్నారు.. యోగాంధ్ర పై తయారు చేసిన బుక్‌ను ఈ సందర్భంగా ప్రధాని మోడీకి అందజేయనున్నారు. మంత్రి నారా లోకేష్.. రాష్ట్రంలోని తాజా రాజకీయాలపై కూడా చర్చించే అవకాశం ఉందంటున్నారు.. గతంలో ప్రధాని మోడీ పిలుపు మేరకు కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి.. ప్రధాని మోడీతో లోకేష్ భేటీ- అయిన విషయం విదితమే.. ఇక పలు సందర్భాల్లో కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి నారా లోకేష్.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన బిల్లులోని అంశాలపై చర్చించిన విషయం తెలిసిందే..ఇక ప్రధాని మోడీతో సమావేశం తర్వాత.. అదేరోజు తిరిగి రాష్ట్రానికి రాబోతున్నారు. అమరావతిలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు.. మరోవైపు, కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులకు అల్పాహార విందు ఇచ్చారు మంత్రి లోకేష్.. ఈ సందర్భంగా మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు.. డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని తెలిపారు.. గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని దుయ్యబట్టారు.. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటు-ందని మంత్రులు అభిప్రాయపడినట్టుగా తెలుస్తోంది.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు- చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ-ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు.

ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షా కి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

# తదుపరి తరం సంస్కరణలు అవసరం

అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారింద న్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్‌టీ-లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు- అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి.

ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలని మోడీ పిలుపునిచ్చారు.

# ఏపిలో యూనివర్సల్ హెల్త్ స్కీమ్

నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. . రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు. మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు- చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.

## బడా గణేశ్ వద్ద పోకిరీ చేష్టలు

### - 930 మందిని పట్టుకున్న షీటీమ్స్

హైదరాబాద్,సెప్టెంబరు4( వెలుతురు):
దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ గణేశ్ మండపం పరిసరాల్లో ఆకతాయిల చేష్టలు హద్దు మీరాయి. 9 రోజుల వ్యవధిలో మహిళలను వేధింపులకు గురి చేసిన 930 మంది ఆకతాయిల్ని షీ టీ-మ్స్ అదుపులోకి తీసుకున్నాయి. వారిలో 55 మంది మైనర్లు కాగా.. మిగతావారంతా మేజర్లే ఉన్నట్లు- పోలీసులు వెల్లడించారు. గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో ఖైరతాబాద్ మహాగణపతి మండపం పరిసరాల్లోనే 15 మంది షీ టీమ్స్‌తో నిఘా ఏర్పాటు- చేశారు. నిమజ్జనం సమయంలో ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే.. డయల్ 100 ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు, యువతులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నవారిపై




షీ టీ-ం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. కేవలం ఏడురోజుల వ్యవధిలోనే సుమారు 930 మంది పోకిరీలను షీ టీ-ం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం పెద్ద సంచలనంగా మారింది. షీ టీం దృష్టిలో పడిన వారిలో 55 మంది మైనర్లు కూడా ఉన్నారు. వీరిని కౌన్సెలింగ్‌కు హాజరుపరచగా, పెద్దవారి విషయంలో మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

కొంతమందిని కోర్టులో హాజరు పరచే విధంగా కేసులు నమోదు చేస్తున్నారు. గణేష్ ఉత్సవాల్లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే తప్పించుకోవచ్చని భావించిన పోకిరీలకు షీ టీం షాక్ ఇచ్చింది. గణేష్ మండపాల వద్ద, నిమజ్జనం ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు-చేసి, అనుమానాస్పదంగా ప్రవర్తించే వారిని గుర్తించి పట్టుకున్నారు. షీ టీం ఇన్‌చార్జి లావణ్య మాట్లాడుతూ, మహిళలు, యువతులపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిమజ్జనం పూర్తయ్యే వరకు మా టీంలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తాయి. మహిళలు ఎలాంటి భయం లేకుండా వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్సవ వాతావరణంలో సురక్షిత వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని పోలీసులు స్పష్టం చేశారు. మహిళల భద్రత కోసం నిరంతర నిఘా కొనసాగుతుందని, ఇలాంటి చర్యల వల్ల పోకిరీలు వెనకడుగు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో అన్న ప్రసాద వితరణ



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**
సోమాజిగూడ లోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో కొలువుదిరిన గణనాధుని చెంతన అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం ప్రెస్ క్లబ్ పాలకమండలి ఏకదంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించింది. అనంతరం అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. సుమారు 1000 మంది గణపతి భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు భక్త శ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలను ప్రతి ఏడాది వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్లబ్ సభ్యులు వారి కుటుంబాలను విఘ్నాల నుంచి తొలగించి అభివృద్ధి పథంలో నడిచేలా దివించాలని గణపతి వేడుకున్నట్లు చెప్పారు. గణపతి ఉత్సవాలతో పాటు మతాలకతీతంగా ప్రతి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు సంస్కృతి సాంప్రదాయాలను అందించడంలో క్లబ్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ రమేష్ వైట్ల, చిలుకూరి హరి ప్రసాద్, ట్రెజరర్ ఏ రాజేష్ కార్యవర్గ సభ్యులు బాపురావు, పద్మావతి, శ్రీనివాస్ తీగుల్ల తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్లు విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట నరసింహా స్వామికి విరాళం

- ఈవో వెంకట్రావు సమక్షంలో దేవుడి పేరు మీదకి రిజిస్ట్రేషన్ చేసిన దాత ముత్తినేని వెంకటేశ్వర్లు
- దాతను అభినందించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 04:**
హైదరాబాద్ లోని తిలక్ నగర్ లో దాదాపు నాలుగు కోట్లకి పైగా విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహా స్వామి దేవుడికి విరాళంగా అందజేశారు. గురువారం చిక్కడపల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దేవుడి పేరు మీదకు యాదగిరిగుట్ట టెంపుల్ ఈవో వెంకటరావు సమక్షంలో ఆ భవంతిని ట్రాన్స్ ఫర్ చేయించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ లోని తన సొంత ప్రాపర్టీ 152 గజాలలో నిర్మితమైన జీ3, పెంట్ హౌస్ కలిపి ఉన్న ఇల్లు దేవస్థానానికి అందజేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను ఆయన, ఈవో వెంటకరావుకి, టెంపుల్ చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థాన అధికారుల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో వెంకటరావు, దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానం చేశారు. స్వామివారి ప్రసాదం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనరసింహ స్వామి మీద భక్తితో విలువల ప్రాపర్టీని ట్రాన్స్ ఫర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడైనా టెంపుల్ వచ్చి ఆ స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, దాత ముత్తినేని వెంకటేశ్వర్లును రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ ప్రత్యేకంగా అభినందించారు.

# గణేశ్ ఉత్సవాల్లో లడ్డూల వేలం వెర్రి

- మైహోం భూజాలో రూ.51లక్షలు పలికిన ధర
- కోకాపేట పాలోమి అవంతెలో రూ. 8.5లక్షలు



**హైదరాబాద్,సెప్టెంబర్4( వెలుతురు):**
రాయదుర్గంలోని మైహోమ్ భుజాలో వినాయకుడి లడ్డూ భారీ ధర పలికింది. గణేష్ లడ్డూ వేలం పాటలో ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి రూ.51,77,77కు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇక్కడ లడ్డూను రూ.29 లక్షల రూపాయలకు దక్కించుకున్నారు. ఇదిలావుంటే గేటెడ్ కమ్యూనిటీల్లో వేలంలో లడ్డూలను పోటీపడి కొంటున్నారు. లక్షల్లో వేలంపాటలు పాడుతున్నారు. కోకాపేట పౌలొమి అవంతెలో వినూత్నంగా రెండు లడ్డూలు, రెండు పంచలకు వేలంపాట పాడారు. పెద్దలడ్డూ ధర 8,50 లక్షలు పలకగా విక్రమ్ అనే స్థానిక నివాసి కొన్నాడు. వేలంలో పాల్గొని అతను లడ్డూను దక్కించుకున్నాడు. ఇక చిన్నలడ్డును 3 లక్షలకు ఇతరులు దక్కించుకున్నారు. అలాగే చిన్నపంచె 20వేలు, పెద్ద పంచె 30 వేలకు, హుండీ లక్షరూపాయాలకు వేలంలో అమ్ముడు పోయాయి. ఈ యేడు ఇక్కడ కొత్తగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు. అలాగే వర్టెక్స్ పనాచీ కమ్యూనిటీలో లడ్డూ 3లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. ఆయా కమ్యూనిటీల్లో ఇదో సెంటిమెంట్‌గా మారింది. గణపతి లడ్డూ దక్కితే పట్టిందల్లా బంగారం అన్న నమ్మకం ఏర్పడింది. ఇకపోతే గత సంవత్సరం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్‌లోని గణేశ్ లడ్డూ రూ.1.87 కోట్లు- రికార్డు ధర పలికిన విషయం విదితమే. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాటలో ఒక కోటి 87 లక్షల రూపాయలకు విల్లాలోని కమ్యూనిటీ- వారు వేలంలో దక్కించుకున్నారు. గత సంవత్సరం బాలాపూర్ గణేష్ లడ్డూను కొలను శంకర్ రెడ్డి రూ.30,01000 దక్కించుకున్న విషయం తెలిసిందే.

# కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన

- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- వరద నష్టాలపై స్థానికులతో చర్చ
- బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు ఆదేశం



**కామారెడ్డి,సెప్టెంబరు4( వెలుతురు):**
వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగ కుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు.కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. అలాగే, లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కుర్దులో వరదలకు దెబ్బతిన్న ఆర్అండ్‌బీ వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో వంతెన పరిస్థితిపై ఏర్పాటు- చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వరదలతో పేదలు, రైతులు, విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులందరికీ వెంటనే పుస్తకాలు అందజేయాలని ఆదేశించాం. వరదల్లో నష్టపోయిన బీడీ, ఇతర పరిశ్రమ కార్మికులను ఆదుకుంటాం. కొడంగల్ ఎలాగో.. నాకు కామారెడ్డి కూడా అలాగే. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం జరగలేదు. సహాయక చర్యల్లో నేతలు, అధికారులు పాల్గొన్నారు.

పలు శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాం. ముంపు ప్రాంత ప్రజలను కలుసుకునేందుకే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. మీ కష్టాలకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చామని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని, కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం అందిస్తామని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని చెప్పారు. వరద బాధితులని పరామర్శించి అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పిఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.

# టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

- ట్రంప్‌కు శశిథరూర్ సలహా

**న్యూఢిల్లీ,సెప్టెంబరు4( వెలుతురు):**
ప్రపంచానికి అత్యవసరమైన భారత్-అమెరికా వ్యహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికకా అధ్యక్షుడు న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు. భారత్ కేవలం వాణిజ్య భాగస్వామే కాదు. అది ఇండో-పసిఫిక్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించే దేశం. న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ కూటమి సదస్సును భారత్ త్వరలో నిర్వహించనుంది. ఏ దేశమైన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకొంటుంది.

తమ ఇంధన సరఫరాదారుల ఎంపిక.. లేదా ఆయుధ కొనుగోళ్లను విషయంలో భారత్‌ను శిక్షించడం సరికాదు. అవి ప్రతికూల ప్రభావం చూపుతాయని థరూర్ పేర్కొన్నారు. భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడటానికి ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారత్ లేబర్ మార్కెట్‌ను ప్రభావితం చేసే విధించిన టారిఫ్‌లను తొలగించడం, చర్చలను వేగవంతం చేయడం, అత్యున్నత స్థాయిలో దౌత్యాన్ని వేగవంతం చేయడం వంటివి పాటించాలన్నారు. అంతకుముందు థరూర్ అల్ అరేబియా ఇంగ్లిష్‌తో మాట్లాడుతూ భారత్ 200ఏళ్ల పరాయి పాలనను మర్చిపోయి.. విధానాల తయారీలో విదేశీ జోక్యాన్ని అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఈ టారిఫ్‌లు పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ పనుల్లో సింగరేణికి భాగస్వామ్యం

- అధికారులకు సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్,సెప్టెంబరు4( వెలుతురు):**
ఎస్ఎల్‌బీసీ కేవలం నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణకే అత్యంత కీలకమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దీని పనుల్లో సింగరేణిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఎస్ఎల్‌బీసీ పనులు మళ్లీ ప్రారంభించే కార్యాచరణపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఖర్చు లేకుండా నీళ్లు ఇచ్చే అవకాశం ఈ ప్రాజెక్టు ద్వారా ఉందన్నారు. 2027 డిసెంబరు 9లోపు ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి తెలంగాణ ప్రజలకు అంకితమివ్వాలని సీఎం అన్నారు. శ్రీశైలం నుంచి అక్కంపల్లి వరకు ఉన్న సమస్యలపై సమాచారం ఇవ్వాలి. వివరాలు ఇస్తే ఒక్క సమావేశంలో సమస్యలు పరిష్కారం చేస్తాం అన్నారు. అటవీశాఖ అనుమతులపై ప్రత్యేకదృష్టి పెట్టాలి. ప్రాజెక్టు పనులు ఒక్కరోజు కూడా ఆలస్యం కావొద్దన్నారు. గ్రీన్ ఛానల్‌లో నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సొరంగం పనుల కోసం కాంట్రాక్టు సంస్థ పరికరాలను సిద్ధం చేసుకోవాలి. సొరంగం తవ్వకంలో సింగరేణి నిపుణుల సేవలను వాడుకోవాలని సీఎం సూచించారు. నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# నేడు రేషన్ దుకాణాల బంద్

- రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు




**హైదరాబాద్,సెప్టెంబరు4( వెలుతురు):**
తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూత పడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది. వీటితో పాటు- డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గత ఐదు నెలలుగా కమీషన్ బకాయిలతో పాటు గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించక పోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు. తాము ప్రకటించిన ఒకరోజు బంద్‌తోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని డీలర్లు హెచ్చరించారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే, రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా బియ్యం పంపిణీ నిలిపివేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే త్వరలోనే సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరికలు జారీ చేశారు.

# ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

- అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి
- లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ,సెప్టెంబరు4( వెలుతురు):**
ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. అలా చేయకపోవడం తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసులుబాటు- ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ- సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.

# వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ

**హైదరాబాద్,సెప్టెంబరు4( వెలుతురు):**
నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యాయులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహించింది. ఉపాధ్యాయుల నియామకం... హేతుబద్ధమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 నూతన పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన డిఎస్‌సి రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ నిర్వహించింది. 2018 నుంచి 2021వరకు వరుసగా నాలుగేళ్లు -టె-ట్‌ను గత ప్రభుత్వం నిర్వహించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలో -టె-ట్ విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. 2024 మే, జూన్ నెలల్లో -టె-ట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. 2024 డిసెంబరు, 2025 జూన్ నెలలోనూ టెట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇది ఉపాధ్యాయ బోధన విద్య పూర్తి చేసిన వారికి ఎంతో ఊరట కలిగించింది.

# సంపాదకీయం.. జిఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !

జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్దంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జీఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు




ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ఠ పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు-, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు- 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ- మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్టీ- రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జిఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

## జిఎస్టీ భారాలతో తప్పదోవలో కేంద్రం

**- ఈ మాత్రం సంస్కరణలకు ఎనిమేదేళ్ల కాలయాపన**

**- ఘాటుగా విమర్శలు చేసిన చిదంబరం**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్4( వెలుతురు):**

వస్తుసేవల పన్నుపై కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్లూ తప్పుదోవలో వెళ్లిందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శించారు. ఆ తప్పును గ్రహించి తాజాగా యూటర్న్ తీసుకుందని అన్నారు. ఈనెల 22 నుంచి 5, 18 శాతాల శ్లాబులు తీసుకొస్తున్నామని ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో చిదంబరం స్పదించారు. 'జీఎస్టీ హేతుబద్ధీకరణ, రేట్లు- తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ, ఈ నిర్ణయం తీసుకోవడానికి 8 ఏళ్లు పట్టడం చాలా ఆలస్యమేనని పేర్కొన్నారు. జీఎస్టీ రూపకల్పన సరిగా లేదని కాంగ్రెస్ సహా పలువురు ఆర్థికవేత్తలు గతంలోనే ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మధ్యతరగతి, పేద ప్రజలు ఈవిషయంపై గొంతెత్తినా ప్రభుత్వం వినిపించుకోలేదని ఆరోపించారు. జీఎస్టీ ఎల్లప్పుడూ 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్'లా ఉండాలని చిదంబరం ఆకాంక్షించారు. తాజా నిర్ణయంతో పేద, మధ్యతరగతి వర్గాలకు కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. లోపభూయిష్టమైన జీఎస్టీ డిజైన్, సంక్లిష్ట శ్లాబులను ప్రభుత్వం, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పలుమార్లు సమర్థించుకున్నారని చెప్పారు. నిన్నటి మార్పులకు వారే చప్పట్లు- కొట్టుకోవడం గమనించాల్సిన విషయమన్నారు. వృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమా? అని ప్రశ్నించారు. అసలైన జీఎస్టీ 2.0 కోసం ఎదురుచూస్తున్నానని కాంగ్రెస్‌కు చెందిన మరో సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. జీఎస్టీ 1.5 సంస్కరణలు బాగున్నాయన్నారు. తమ ఆదాయాలను రక్షించుకోవడానికి మరో ఐదేళ్లు పరిహారం పొడిగించాలని రాష్ట్రాలు చేస్తున్న డిమాండ్ ఇంకా మిగిలేఉందని గుర్తు చేశారు. నూతన జీఎస్టీ ప్రైవేటు పెట్టుబడులకు ఊతమిస్తుందా? ఎంఎస్‌ఎంఈ లపై భారాన్ని తగ్గిస్తుందా? అనే ప్రశ్నలకు కాలమే సమాధానమివ్వాలన్నారు. జీఎస్టీ 1.0 తుది అంకానికి చేరిందనే విషయాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎట్టకేలకు గుర్తించారన్నారు. 2017లోనే కాంగ్రెస్ దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిందని చెప్పారు. మంచి సులభతర పన్ను కాస్తా వృద్ధిని అణిచివేసే పన్నుగా మారుతుందని తాము అప్పట్లోనే హెచ్చరించామని తెలిపారు. ఆలసయంగా అయినా కొంత సడలింపు ఇచ్చినా, పూర్తిస్థాయి సంస్కరణలకు అవకాశం ఇవ్వలేదన్నారు.

## ట్రేడ్ టారిఫ్ తీరు దారుణం

**- కాలం చెల్లిన వలసవాద విధానాలని విమర్శలు**

**- అమెరికా సుంకాలపై పుతిన్ అసహనం**

**బీజింగ్,సెప్టెంబర్4( వెలుతురు):**

భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. అమెరికా విధిస్తున్న సుంకాలను పరోక్షంగా వ్యతిరేకించారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబిస్తున్న ట్రేడ్ టారిఫ్స్ ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా మాట్లాడాలని ట్రంప్‌కు హితవు పలికారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, చివరికి అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని పుతిన్ అన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఒక సాకుగా మాత్రమే చూపి ట్రంప్ ప్రవర్తిస్తున్నారని పుతిన్ చెప్పారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ ఆయన ఎత్తి చూపారు. ఈసందర్భంగా మోదీతో కారులో




జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించానని పేర్కొన్నారు. కాగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. తాము 30 సెకన్ల మాత్రమే మాట్లాడుకున్నామని.. ట్రంప్ ఆరోగ్యంగా ఉండటం చూసి సంతోషంగా ఉన్నానని అతనితో చెప్పినట్లు- వెల్లడించారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. పది నిమిషాలు నిరీక్షించి మరీ.. మోదీని పుతిన్ తన కారులో తీసుకెళ్లారు. దాదాపు ముప్పావుగంటసేపు ఇరువురి నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. పుతిన్‌తో కారులో ప్రయాణించిన ఫొటోను మోదీ నాడు ఎక్స్‌లో పంచుకున్నారు. తమ మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయని, ఈసారి అద్భుతంగా సాగాయని తెలిపారు. అమెరికా సుంకాల బాదుడు నేపథ్యంలో వీరి ద్వైపాక్షిక భేటీ- తీవ్ర చర్చనీయాంశమైంది.

## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

**- అమిత్ షా రాకతో భద్రత మరింత కట్టుదిట్టం**

**- 6న ఉదయమే ఖైరతాబాద్ గణేశుడి తరలింపు**

**హైదరాబాద్,సెప్టెంబర్4( వెలుతురు):**

గణేశ్ మహానిమజ్జనానికి కేంద్రహోంమంత్రి అమిత్ షా రానుండడం తో ఈ యేడు ప్రత్యేకతను సంతరించుకోనుంది. దీనికితోడు పోలీసులు కూడా మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. తొలుత ఖైరతాబాద్ వినాయకుడిని ఉదయమే ట్రాలీ ఎక్కించి సాగనంపుతారు. శనివారం దర్శనాలకు అనుమతి లేదు. శనివారం జరిగే మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో



క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు-, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్‌ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి. మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్‌టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీలు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ గతేడాది 13,250 విగ్రహాల నిమజ్జనం జరగగా ఈ సంవత్సరం ఇప్పటికే 11,700 జరిగాయని తెలిపారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు..

## - పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...

**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**
పేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరా హిల్స్ కాలనీ లో గల బెరాకా ప్రార్థన మందిరం వారి ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్, ప్రతిమ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అన్నారు. ఇందులో భాగంగా జనరల్ మెడిసిన్ సంబంధించిన వైద్యులు, స్త్రీల వైద్యులు , చిన్న పిల్లల వైద్యులు, ఎముకలకు సంబంధించిన వైద్యులు, చర్మ వైద్యులు, నేత్ర వైద్యులు, న్యూ రాలజిస్ట్, ఈ ఎన్ టి, వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరిక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందించడం



అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లను, పాస్టర్లను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో, ఈ సి జి, ఈ ఎన్ టి, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అర్హులైన వారికి ఉచిత కళ్ళ జోడులు, ఉచిత మందులు పంపిణీ వంటి సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినది అని ,పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలని అన్నారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించడం అభినందనీ యమని పేర్కొన్నారు. పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యం అని ,ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా గణేష్, పోశెట్టి గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, పాస్టర్లు యేసు పాదం, హ్యారీస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని వద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకెళ్లాలి


### - ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జిలకర రవికుమార్



**బషీర్బాగ్ వెలుతురు 4 సెప్టెంబర్:**
బీసీలకు విద్య ఉద్యోగ స్థానిక సంస్థలలో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం రిజర్వేషన్లను రాష్ట్రపతి గవర్నర్లు వెంటనే ఆమోదించాలని ఆకలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాని మోడీని కలవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జిలకర రవికుమార్ డిమాండ్ చేశారు చట్టం చేసిన తర్వాతనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన అన్నారు శు క్రవారం ప్రజారాజ్యం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే అఖిలపక్ష బృందాన్ని మేధావులను బీసీ సంఘాల నేతలను ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాని మోడిని కలిసి తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని దీనికి కేంద్ర ప్రభుత్వం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు బిసి రిజర్వేషన్ల చట్టపరంగా అమలుకు వెంటనే జీవో జారీ చేయాలని రిజర్వేషన్లు వ్యతిరేకంగా ఎవరు కూడా కోర్టులకు వెళ్ళవద్దని ఆయన కోరారు సర్పంచ్ జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కేటాయిస్తుందని యువతకు ముఖ్యంగా ఎక్కువ ప్రాధాన్యత కలిగిస్తామని అయన అన్నారు.

## బీసీ బిల్లు ఆమోదించండి

### - గవర్నర్ కి మెయిల్ ద్వారా లేఖ పంపి విజ్ఞప్తి చేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**
బీసీ బిల్లు ఆమోదించాలని కోరుతూ గురువారం రోజున రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కి ఈమెయిల్ ద్వారా లేక పంపినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ రిజర్వేషన్లపై సీలింగ్ ఎత్తివేస్తూ శాసనసభ,శాసనమండలి పంపిన పంచాయతీరాజ్ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులను ఆమోదించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ కులగణన సర్వే ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభ,శాసన మండలిలో బిసి బిల్ పాస్ చేశారు. కులగణన సర్వే ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా శాతం 56.33 కనుక కులగణన సర్వే నివేదికను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచి బీసీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## కోటీలోని రాయల్ బుక్ సెంటర్లో వినూత్న రీతిలో గణనాథుడు






**బషీర్బాగ్ వెలుతురు 4 సెప్టెంబర్:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాయల్ బుక్ స్టోర్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో పలువురిని ఆకట్టుకునే రీతిలో గణనాదుని రూపొందించారు. హైద్రాబాద్,కోఠి లోని ఇసామియబజార్ లో రాయల్ బుక్ స్టోర్ నేతృత్వంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం యాలకులు,బాస్మతి తో ప్రత్యేక ఆకర్షణగా రూపొందించిన వినాయకుడు పలువురిని ఆకట్టుకున్నాయి .గత 20సంవాతారాలుగా ప్రతి సంవత్సరం వినూత్న రీతిలో వినాయకుని రూపొందించి 10రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు..ఈ వినాయకుణ్ణి గత 90రోజులుగా తమ కుటుంబ సభ్యులు అందరం కలిసి రూపొందించమని అన్నారు. వినాయక ఉత్సవాలు ప్రారంభం నుండి వివిధ తమ కుటుంబసభ్యులతో పాటు కాలనీ వాసులు అందరం కలిసి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నప్రసాదం నిర్వహిస్తామని,తమ పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతుందని నిర్వకాహాకరాలు కోమల్ శర్మ తెలియజేశారు. ప్రతి రోజు వందలాది మంది భక్తులు తమ వినాయకున్నీ వీక్షించి వారి భక్తిశ్రద్ధలతో పూజించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి...

### - సీఐ వెంకట సుబ్బారావు...

**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**



గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు అన్నారు. వినాయక చవితి సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని వద్ద కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు, ఎస్సై చంద్రశేఖర్, డిఐ వెంకటేశం, డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు లు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణనాథుని వద్ద కమిటీ సభ్యులు చిన్నారులకు కూచిపూడి, భరతనాట్యం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు కార్పొరేటర్, అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి చేతుల మీదగా చిన్నారులకు మొమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ రెడ్డి, శ్రీనివాసరావు, జి ప్రసాద్, భార్గవ్, అశ్విత్ సాయి, నందు, రోహిత్, అనిల్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ పూజలు అందుకునే గణనాధుడు అందరిని చల్లగా చూడాలి

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..


**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**
గణపతిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. వినాయక నవరాత్రులు పురస్కరించుకుని ఎస్పీ నగర్ యూత్ అసోసియేషన్ అశోక్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు మూసాపేట్ లోని ఎస్పీ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మన సంస్కృతిలో ముఖ్యమైన మొదటి పండుగ పిల్లలు, యువత, పెద్దలు అందరు ఎంతో సంతోషంతో ఆనందంగా జరుపుకునేది వినాయక చవితి అన్నారు. ప్రథమ పూజలు అందుకునే గణనాధుడు అందరిని చల్లగా చూడాలని, విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలకు ఉన్న విఘ్నాలను తొలిగిపోయి ఏ పని ప్రారంభించిన విజయాలు పొందేలా ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు



ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పారెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, తూము వినయ్, తూము సంతోష్, ప్రకాష్ ముదిరాజ్, రఘుపతి రెడ్డి, సంతోష్, చోట మొయిజ్, బాలయ్య, శ్రీధర చారి, అఖిల్, ఆనంద్, హేమంత్, రాజు, పూర్ణ చందర్, దేశాల్ మిత్ర మండలి సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి...

### - యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఏ.బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ లో శివ పార్వతి యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఆయన విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, జనార్ధన్, నరేందర్, స్వాతి, మమత, త్రిలోచన్, ప్రమోద్, వికాస్, కుముద్, పవన్, మురళి, రాఖీ, సింహాద్రి, స్వదీప్, మోహన్ నాయుడు, శ్రీను, సాయి, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి...

### - భాస్కర్ రెడ్డి...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**
గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై తెలంగాణ రాష్ట్ర ఓసీ సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా కూకట్ పల్లి, ఈనాడు కాలనీలోని కృష్ణమూర్తి ఆహ్వానం మేరకు వారి అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన లంబోదరున్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిటైర్డ్ ఆడిటర్ అంజి రాజు, రమణ, ఉదయ్ భాస్కర్, రామారావు చౌదరి, నాయుడు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దండుమైలారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 4:**
ఇబ్రహీంపట్నం మండలం దండు మైలరాం గ్రామంలో సెప్టెంబర్ 05 భారత దేశ మాజీ రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి మరియు అధ్యాపకులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకొనిజాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పాఠశాల




ప్రధానోపాధ్యాయులు వి. గోవర్ధన్ ఆధ్వర్యంలో పాఠశాల ఎఎపిసి చైర్మన్ శోభ మరియువిద్యార్థుల సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీనివాస్ శ్రీదేవి వెంకటేష్ సి ఎంఓఅర్అర్, నివేదిత సులోచన రామకృష్ణ లింగామయ్య సుజాత రమేష్ వెంకట రమణ పుణ్యవతి, సుమలత అనిత రామేశ్వరి విజ య సురేష్ బాబు లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశా సిబ్బంది మరియు విద్యా ర్థులు పాల్గొన్నారు.

## గణనాధుని ప్రత్యేక పూజలో పాల్గొన్న పటేల్ రమేష్ రెడ్డి, దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:ం**
వినాయక చవితి సంధర్భంగా తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్, ధరణి నగర్, జన్మభూమి కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ లలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించి, గణేష్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి వారి చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. కార్యక్రమంలో నాయకులు, భక్తులు, మహిళలు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి..

### - ఎర్రబెల్లి సతీష్ రావు..



**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**
గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజికవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఆదిత్య నగర్, ఆల్విన్ కాలనీ 2వ పేస్, ఉజ్జయిని మహంకాళి నగర్, ఎన్టీఆర్ నగర్, పి జె ఆర్ నగర్, మహాత్మాగాంధీ నగర్ కాలనీలలో ఏర్పాటుచేసిన పలు గణేష్ మండపాలను ఆయన సందర్శించి విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి...

### - జిల్లా గణేష్ నేత.



**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**
విఘ్నేశ్వరుని కృపతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత ఆకాంక్షించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ డివిజన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు టీం సుముక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద శేరిలింగంపల్లి కాగ్రెస్ మహిళ అధ్యక్షురాలు జయ చేంద్రిక సీనియర్ నాయకులు నల్ల సంజీవ రెడ్డి లతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ విగ్నేశ్వరుడు మా అందరికి ఆయురారోగ్యాలతో పాటు మంచి రాజకీయ భవిష్యత్తు కల్పించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ రూబెన్, నాయకులు రవి, మనెమ్మ, రాజ్యలక్ష్మి, సౌందర్య, శ్రీను, స్వరూప, సాయి, లాలన్, వెంకటకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

- గల్లీ బాయ్స్ యూత్ వినాయక విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం
- కాంగ్రెస్ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 04**

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని కాంగ్రెస్ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో గల్లీ యూత్ ఏర్పాటు చేసిన విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ధాత కందిమల్ల ప్రేమలత గోపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి వారు మాట్లాడుతూ అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల మల్లేష్, నోముల స్వామి, నోముల యాదగిరి, ముత్యాల శివ, యూత్ సభ్యులు నోముల గణేష్, నోముల మత్యగిరి,చిప్పపల్లి మధు, మస్కు అజయ్ గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం వ్యక్తికి తీవ్రమైన గాయాలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 04**

పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రామన్నపేట రైల్వే గేట్-సిరిపురం మధ్యలో ప్రమాదం చోటుచేసుకుంది. బైక్ పై వెళ్తున్న వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ బైకును కారు ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైన మహేష్ ను ముందుగా నార్కెట్పల్లి కామినేనికి, తీసుకెళ్లినారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య చికిత్సకు హైదరాబాద్ తరలిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 04**

కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులకు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య రాహత్ ఖానం మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గురువులను గౌరవించడం మంచి సంప్రదాయమని,అదేవిధంగా మన తొలి గురువులైనటువంటి తల్లిదండ్రులను కూడా గౌరవించాలని, వారి ఆశయాల కనుగుణంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమం వ్యాఖ్యాతగా తెలుగు అధ్యాపకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. చిన్నబాబు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. రవీందర్ రావు, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, అధ్యాపకులు డాక్టర్ కిషన్ డాక్టర్ సునీత, అనిత, డాక్టర్ రాచమల్ల శ్రీను, కళాశాల పరిపాలన అధికారి గంజి కరుణాకర్ అధ్యాపక అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాహసోపేత పోరాటంపై అభినందనల హర్షం

- జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డ్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేప ప్రయత్నం
- ఇమంది ఉదయ్ కుమార్ కి ప్రత్యేక అభినందనలు తెలిపిన జర్నలిస్ట్ మిత్రులు



**కొత్తగూడెం వెలుతురు సెప్టెంబర్ 04:**

జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ప్లకార్డు తో నిరసన వ్యక్తం చేసిన సీనియర్ జర్నలిస్ట్ ఇమంది ఉదయ్ కుమార్ ను జర్నలిస్టు మిత్రులు అభినందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సభలో జర్నలిస్టుల సమస్యను శాంతియుతంగా తెలిపేందుకు ఉదయ్ కుమార్ ప్లకార్డుతో నిరసన తెలిపారు. సాహసోపేతమైన కార్యక్రమంతో జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రి సభలో నిరసన తెలిపిన ఉదయ్ కుమార్ ను గురువారం కొత్తగూడెం ఆర్టీసీ కాంప్లెక్స్ పరిధిలో జరిగిన అభినందనల సభ కార్యక్రమంలో కొత్తగూడెం జర్నలిస్ట్ మిత్రులు ఆయనను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కానీ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్నా కానీ జర్నలిస్ట్ సమస్యలు పరిష్కారం కావడం లేదని సాహసోపేత పోరాటానికి తెరదీసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించిన తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్ట్ ఇమంది ఉదయ్ కుమార్ అని కొనియాడారు. యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్క జర్నలిస్ట్ కి న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల సుధాకర్ , జాన్సన్ బాబు , కొండ జంపన్న , దశరద్ రజువా , కోలా కుమార్ , మొగిలిపాక మురళీకృష్ణ , చదలవాడ సూరి , వజ్జ చంద్రశేఖర్ , నరేష్ , శిరసాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గణపతి పూజలలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు





**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 4,:**

కేసముద్రం మండలం చంద్రు తండా గ్రామ పంచాయతీకి చెందిన న్యూ శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుడు, అదేవిధంగా కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో ఏర్పాటుచేసిన శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వక్రతుండుని వద్దకు భక్తుల ఆహ్వానం మేరకు ఆయా వినాయకుల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ... నాపై అభిమానంతో మీరు నన్ను ఆహ్వానించి గణపతి పూజలో పాల్గొనేలా నాకు అదృష్టం కల్పించిన మీకు మీ గ్రామా ప్రజలకు ఆ గణనాధుని ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.అదేవిధంగా ఆయా గ్రామాల భక్తులు మాట్లాడుతూ.. మేము పిలవగానే మాపై ప్రేమతో వచ్చి విగ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు మీకు మీ కుటుంబానికి నిండు నూరేళ్లు ఉంటాయని కోరుకుంటూ సమ్మి గౌడ్ కు శాలువాతో సత్కరించి సన్మానించారు.. ఈ కార్యక్రమంలో లింగాల నర్సయ్య, వనజ, ఎర్రం శెట్టి మల్లేశం, ఎర్రం వెంకన్న,లింగాల ప్రశాంతి,సురేష్ నిఖిల్ అఖిల్,కోటేశ్వరరావు, మనోజ్ కుమార్, లకావత్ సూక్య,బానోత్ లాలు, భూక్యా శ్రీనివాస్ నాయక్,బానోత్ అమీలాల్,బానోత్ రాజు, భానోత్ అశోక్, మాలోత్ భాస్కర్, లకావత్ మనోజ్, మాలోత్ బాలు, లకావత్ రమేష్

# పెన్షన్లను పెంచడంలో సీఎం వైఖరిని నిరసిస్తూ ఈ నెల 8వ తేదీన కలెక్టరేట్ ముందు మహా ధర్నా

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.



**నల్లగొండ వెలుతురు సెప్టెంబర్ 04:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు పెన్షన్ రూ 6000/- పెంచడంలో మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికుల తో పాటు మొత్తం చేయూత పెన్షన్లను రూ 4000/- పెంచడంలో నిర్లక్ష్యం చేస్తున్నందుకుగాను నిరసనగా సెప్టెంబర్ 8వ తేదీన కలెక్టర్ కార్యాలయాల ముందు పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున మహాధర్నాను చేపడుతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ తెలిపారు. నల్గొండ పట్టణంలోని టీఎన్జీవోఎస్ భవన్ లో ఎమ్మార్పీఎస్ మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి నల్గొండ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరొక మాట మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఖరి ఊసరవెల్లిని తలపిస్తుందని అన్నారు. ఎన్నికలకు ముందు మాకు ఓటు వేయండి వచ్చే నెలలోనే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవిలో కూర్చొని 22 నెలలు గడిచిన రూపాయి పెన్షన్ పెంచకుండా ఘోరంగా మోసం చేయడం జరిగింది.రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని నిరూపించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల పైగా పెన్షన్ దారులు ఉన్నారని విషయం మర్చిపోవద్దని అన్నారు. వారి శక్తి ఏమిటో స్థానిక సంస్థ ఎన్నికల్లో నిరూపితం అవుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు పెన్షన్ పెంచితే తెలంగాణలో రేవంత్ రెడ్డి పెంచకపోవడం దుర్మార్గం అని అన్నారు. తక్షణమే రేవంత్ రెడ్డి పెన్షన్ల పెంపుపై ప్రకటన చేయాలని అలాగే ఎన్నో ఏళ్ల నుండి నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల విషయంలో ప్రభుత్వంపై పోరాడడంలో ప్రతిపక్ష పార్టీలన్నీ విఫలమయ్యాయి అన్నారు. అందుకే మందకృష్ణ మాదిగ ముందుకు వచ్చి పెన్షన్ దారుల కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. ఆ పోరాటంలో భాగంగానే సెప్టెంబర్ 8న చలో కలెక్టరేట్, 12న ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా, 20 న హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం , 21 నుండి 26 వరకు గ్రామ పంచాయతీల ముందు ధర్నా, 27న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల దిగ్బంధం మొదలగు ఉద్యమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ పోరాటంలో వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత కార్మికులు గీత కార్మికులు బీడీ కార్మికులు కండరాల క్షీణత కలిగిన వారు మరియు అన్ని రకాల పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో MJF రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ,MSP రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ,MSP జిల్లా ఉపాధ్యక్షులు పోలేని యాదయ్య మాదిగ, MRPS జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ, నార్కట్పల్లి మండల ఎర్ర సాని గోపాల్ మాదిగ,గుడిపల్లి మండలి ఇన్చార్జి మడుపు శ్రీను మాదిగ MRPS నల్గొండ టౌన్ అధ్యక్షులు మాసారం వెంకన్న మాదిగ,VHPS మర్రిగూడ మండల అధ్యక్షుడు మేతరు రాములు, బొంత దశరథ,ఒంటరి మహిళా నాయకురాలు ఎస్కే సుల్తానా బేగం, VHPS నిడమనూరు మండల అధ్యక్షులు లకుమారపు శంకర్, లేదానీ సైదులు,MRPS నిడమానూరు మండల అధ్యక్షులు కళ్యాణ మాదిగ, గుర్రం బ్రహ్మయ్య,VHPS నాయకులు జెల్ల వెంకటేష్,MRPS నాయకులు కావలి కృష్ణ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ వెంటనే అమలు చేసి - షరతులు లేకుండా నేతన్న భరోసా వర్తింప చెయ్యాలి.

## గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 04**

ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన చేనేత రుణమాఫీ వెంటనే అమలు చెయ్యాలని, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏలాంటి షరతులు లేకుండా నేతన్న భరోసా వెంటనే అమలు చెయ్యాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రోజున రామన్నపేట మండల కేంద్రంలోని పద్మశాలి కాలనిలో చేనేత కార్మికుల సమస్యలపై కార్మికులతో చర్చించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత రుణమాఫీ ప్రకటించి దాదాపు సంవత్సరం గడుస్తుందని, నిధులు కూడ విడుదల చేస్తున్నట్లు ప్రకటన చేసిన ప్రభుత్వం, బ్యాంకుల నుండి డాక్యుమెట్లు సేకరించినప్పటికి కాలయాపన చేస్తుండటంతో ఎప్పుడు బ్యాంకు ఖాతల్లో డబ్బులు జమచేస్తారోనని చేనేత కార్మికులు ఆశగా ఎదిరి చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే ఇంకా జాప్యం జరిగే అవకాశం ఉన్నందున వెంటనే రుణమాఫీ అమలు చెయ్యాలని కోరారు. నేతన్న భరోసా ఏలాంటి షరతులు లేకుండా జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి వర్తింప చెయ్యాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికుల పెంక్షన్ నాలుగు వేలకు పెంచి, ఇండ్లు లేని నిరుపేద చేనేత కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లలో హౌజ్ కం వర్క్ షెడ్ నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి గారు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గంజి అశోక్, గండూరి నరేష్, అందే పాండు, గంగుల మురళి, జెల్ల నరేందర్, తొర్ర రఘు , సూరపల్లి మధు, సూరపల్లి జగన్,తదితరులు ఉన్నారు.

# అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు

## గణనాథుడిని దర్శించుకుని, అన్నదానంలో పాల్గొన్న "కాట దంపతులు"

**అమీన్‌పూర్ వెలుతురు సెప్టెంబర్ 04:**



అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం క్రాస్ రోడ్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వాహకులు కాట దంపతులను ఘనంగా సన్మానించారు.



# ప్రజా ప్రభుత్వంలో అందరికీ రేషన్ కార్డులు....



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మఖసూద్ అహ్మద్ అన్నారు. గురువారం మొగుడంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో వారు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అనేక పథకాలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జుబేర్, ఎంపీడీవో మహేష్, ఆర్ఐ సిద్ధారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారుతి, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్, వెంకట్ రామ్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## గణేశుడు ఘనంగా పూజలందుకొని నిమజ్జనానికి బయలుదేరిన కురుమ నగర్ వినాయకుడు



**కురుమ నగర్ వెలుతురు సెప్టెంబర్ 04:**
గణేశుడు ఘనంగా పూజలందుకొని నిమజ్జనానికి బయలు బయలుదేరిన కురుమ నగర్ వినాయకుడు. కురుమ నగర్ వినాయకుడి విశేష పూజలతో పాటు మహిళల కోలాటం మరియు పిల్లల నృత్య రూపకాలు పెద్ద ఎత్తున హారతులతో గణేష్ నవరాత్రి మహోత్సవాలు నిర్వహించాము. కాలనీవాసులు టి భాస్కర్, సిహెచ్ శ్రీను, దయాకర్, వెంకటేష్, వనేష్, సాగర్, శ్రీను, శ్రీశైలం, శ్రీను, సుధీర్ తదితరులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.


## తెల్లాపూర్ మున్సిపాలిటీ పోచారం గ్రామంలో గణపతి ఉత్సవాల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్





**తెల్లాపూర్ వెలుతురు సెప్టెంబర్ 04:**
గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పోచారం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా, గ్రామంలో భక్తుల సమక్షంలో వైభవంగా జరిగిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో కూడా ఆయన పాల్గొని స్థానిక ప్రజలను ఉత్సాహపరిచారు.

## పటాన్‌చెరు పట్టణంలో వినాయక మండపాలను సందర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్‌చెరు వెలుతురు సెప్టెంబర్ 04:**
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పటాన్‌చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## మంత్రి పెమ్మసానితో తమ్మల భేటీ

**- రఘునాథపాలెం డ్రైనేజీకి నిధులకు విజ్ఞప్తి**

**న్యూఢిల్లీ,సెప్టెంబరు4( వెలుతురు):**
న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసానితో భేటీ అయ్యారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని తండాలకు డ్రైనేజ్ నిర్మాణం కోసం 110 కోట్లు– మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృది శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో గురువారం భేటీ అయ్యారు. రఘునాథపాలెం మండలం తండాల్లో డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాను. నిధులు మంజూరులో చొరవ తీసుకోవాలని పెమ్మసాని ని కోరాను 110 కోట్ల రూపాయలు డ్రైనేజ్ నిర్మాణం కోసం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

## దేశాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది..

**- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..**




**కూకట్ పల్లి సెప్టెంబర్ 4 వెలుతురు:**
దేశాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. నేడు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్ కాలనీ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, జెడ్ పి హెచ్ ఎస్ కూకట్పల్లి లో చదువుకున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, విద్యార్థులతో కలసి పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి హాజరై ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ ఉపాధ్యాయులను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత దేశ మాజీ రాష్ట్రపతి, మహా విద్యావేత్త, తత్వవేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాం అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పాత్రను స్మరించుకుంటూ, సమాజ భవిష్యత్తు నిర్మాణంలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. విద్య మాత్రమే కాదు, విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి వంటి గొప్ప గుణాలను విద్యార్థుల్లో నాటేది ఉపాధ్యాయులే అని అన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జి. ఇందిరా, హెచ్.ఎం, రవీందర్, నరసింహ, సంధ్యారాణి, గోపిక, చంద్ర రాణి, అఫ్సారా , సహ విద్యార్థులు రాజేందర్ ,శ్రీనివాస్ , నరేష్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## బండలేమూర్ గ్రామం నుండి కేలోత్ తండా వరకు బిటిరోడ్డు కోసం 6కోట్ల60 లక్షలు మంజూరు

*ఇబ్రహీంపట్నం మల్ రెడ్డి రంగారెడ్డికి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి తెలంగాణ రాష్ట్రరోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బండలేమూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు*




**మంచాల వెలుతురు సెప్టెంబర్ 4:**
మంచాల మండలం బండ లేమూర్ గ్రామం నుండి సంస్థాన్ నారాయణపురం మండలం కేలోత్ తండా వరకు ఆరు కిలోమీటర్లు బిటి రోడ్డు ని ర్మాణం కోసం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6కోట్ల60లక్షల నిధులుమంజూరు చేసింది అని బండలేమూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు ఈసందర్భంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లోంగరి మల్లేష్ మాజీ సర్పంచ్ పత్ లోత్ మంగ శ్రీనివాస్ నాయక్ కలిసి మాట్లాడుతూ బండలేమూర్ నుండి సంస్థాన్ నారాయణపురం మండలం పొర్లగడ్డ తండా వరకు బిటిరోడ్డు, వేయాలి ఈప్రాంతంలో చాలా గిరిజన తండాలు ఉన్నాయి బండలేమూర్ నుండి సంస్థాన్ నారాయణపురం వరకు వెళ్లలీ అంటే రోడ్డు మార్గం సక్రమంగా లేక ప్రజలు వాహనదారులు నాన ఇబ్బందులు పడుతున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులకు విన్నవించుకున్న పట్టించుకోలేదన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే నేను బిటిరోడ్డు కోసం నిధులు మంజూరు చేయిస్తాను అన్నమాట ప్రకారం మా ప్రియతమ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట నిలపెట్టుకొని నిధులు మంజూరు చేయించాడు అన్నారు ఈ సందర్భంగా బిటి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు అయినందుకు బండ లేమూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల నెరవేరింది అని హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి. తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యుడు జనార్ధన్ మాజీ ఉపసర్పంచ్ సాఫవట్ కిషన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతుల పెద్ద కృష్ణయ్యగౌడ్ నాతి చంద్రయ్యగౌడ్,మాజీ సర్పంచ్ జాపాల ఈశ్వర్ వట్టి యాదయ్య సత్తయ్య హనుమంతుల బద్దుల శివకుమార్, కేలోతు పెంట్యా ఓరుగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## చెన్నరెడ్డిగూడ గ్రామంలో తీజ్ పండుగ మహోత్సవంలో పాల్గొన్న మంచాల సహకార సంఘం చైర్మన్ వేదిరే హన్మంతురెడ్డి

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 04:**
మంచాల మండలం చెన్నరెడ్డిగూడ గ్రామంలో గిరిజనుల తిజ్ పండుగ సందర్భంగా తిజ్ పండుగ మహోత్సవంలో పాల్గొని గిరిజనుల సంప్రదాయ దుస్తులు ధరించి సేవలాల్ మహారాజ్ మేరమ్మయాడికి ప్రత్యేక పూజలు చేసిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత రెడ్డి విఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి మంచాల,మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వింజమురి రాంరెడ్డి డైరెక్టర్,జెనిగే వెంకటేష్ యాదవ్ మంచాల మాజీ ఎంపీటీసీ ఎడ్మ నరేందర్ రెడ్డి ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల బాషా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్ చెన్నరెడ్డిగూడ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ పగడాల లక్ష్మణ్, స్వామి చెన్నరెడ్డిగూడ గిరిజనులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



తీజ్ మహోత్సవంలో పాల్గొన్న చైర్మన్ హన్మంతురెడ్డి



తీజ్ మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు రాంరెడ్డి

## రాచకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

**- మంచాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 4:**
మంచాల మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాచకొండ ప్రాంతాన్ని అ న్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం చిత్ర నగరిచేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం అని గొప్పలు చెప్పిన గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటలు మూటలుగా మిగిలి పోయాయి అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాచకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం అని చెప్పి సంవత్సరం దాటిన ఇప్పట్టి వరకు రాచకొండ ప్రాంతం గురించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవటం హైదారాబాద్ నగరానికి కుతవేటు దూరంలో ఉన్న రాచకొండ ప్రాంతం కాకపోవడం సిగ్గు చేటు అన్నారు రంగారెడ్డి జిల్లా యాదాద్రి జిల్లా సరి హద్దులో రాచకొండ ప్రాంతం ఉంది ఇక్కడ చరిత్ర అందాలూ ఊటీని తలపించే కొండలు పురాతన దేవాలయాలు ఇప్పటికీ చెక్కు చెదరని శివాలయాలు గాలి దర్గాఇంకాఎన్నో అందాలు చూడదగ్గ ప్రదేశం రాచకొండ ప్రాంతం అన్నారు ఈప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఇక్కడ ప్రాంతం గ్రామాలు మరింత వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా తెలంగాణ ప్రాంతంలోని నెంబర్ వన్, పర్యాటక కేంద్రం అవుతుంది రాజులు పారి పాలించిన కొండ రాచకొండ అన్నారు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాచకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు

## విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించే దేవుడు వినాయకుడు

**- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని రామ్ నగర్, హౌసింగ్ బోర్డు, వెంకటరమణ కాలనీ, విద్యుత్ కాలనీ, ఆదర్శ నగర్ కాలోనిలలో ఏర్పాటు చేసిన గణపతి మండపలలో గణనాథుని స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...సర్వ విఘ్నాలను తొలగించి సకల శుభాలను కలిగించే దేవుడు, భాద్రపద శుద్ధ చవితి నుండి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకుని గంగమ్మ ఒడికి చేరే ఆ గణనాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వారితోపాటు మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుగాలి ప్రీతి కేసు సిబిఐకి అప్పగింత

**- కేబినేట్‌లో వెల్లడించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,సెప్టెంబరు4( వెలుతురు):**
సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించామని కేబినేట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా ఉన్నందుకు తనను టార్గెట్ చేస్తున్నారన్నారు డిప్యూడీ సీఎం పవన్ కళ్యాణ్. స్వార్థ రాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని పవన్ అన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. యూరియాపై జరుగుతున్న దుష్ప్రచారంపైనా కేబినెట్‌లో మంత్రులతో చర్చించారు సీఎం చంద్రబాబు నాయుడు . ఎరువులకు ఇబ్బంది లేకున్నా.. వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని సీఎం చంద్రబాబు.. మంత్రలపై అసహనం వ్యక్తం చేశారు. ఇకనుంచి ఇలాంటి దుష్ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన మంత్రులను హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ– ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చించారు సీఎం చంద్రబాబు నాయుడు.



# విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**- తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి...**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా..సిద్దం.ఉజ్వల్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 04:**

వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పలు వినాయక మండపాలను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి లతో కలిసిసందర్శించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలంతా సకల విఘ్నాలు తొలిగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వారిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు అక్తర్ గోరి, రంగా అరుణ్ కుమార్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, నల్లా.ప్రతాప్ రెడ్డి, నథానెయల్, నర్సింహా యాదవ్, మాజీ జెడ్పీటీసీ నరేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ, జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ న్యాల్కల్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్టీ సెల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ రాజు నాయక్, ఇమామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గణేష్ మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గణపయ్య

**- వైభవంగా వినాయక నిమజ్జన యాత్ర**



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 04 :**

నారాయణఖేడ్ మండల పరిధిలోని జుజాల్పూర్ గ్రామం ఆలయంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జన ఊరేగింపు యాత్ర గురువారం వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా హారతి, హనుమాన్ చాలీసా,గీతా పారాయణ కార్యక్రమాలకు కొనసాగించారు. వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలు వేశారు.అనంతరం వారిని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి లడ్డూలు అందించారు. మహిళా విభాగం కోలాటం, దాండియా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జుజల్పూర్ యువజన సంఘం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, మాధవరెడ్డి, గోపాల్ రెడ్డి, సంగారెడ్డి, విష్ణు రెడ్డి, సుభాష్ రెడ్డి, అంజయ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్ జన్మదినవేడుక



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 04 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండల పరిధిలోని కరస్గుత్తిలో గ్రామంలో నాగల్ గిద్ధ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో నవ యువ తరానికి మార్గదర్శకుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను, బ్రేడ్ పంపిణి చేసి అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద కేక్ కాట్ చేసి సంబరలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రహీమ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సచిన్ పటేల్, ఎస్టి సెల్ అధ్యక్షుడు నారాయణ జాదవ్, శేరి దామర్ గిద్ధ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శరుణప్పా, ఎస్టి పందరి, దళిత సంఘాల నాయకులు గణపతి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ఆందోళన

**- గ్రోమోర్ సెంటర్‌పై రైతుల దాడి**

**మహబూబాబాద్,సెప్టెంబరు4( వెలుతురు):**

యూరియ కోసం ఆందోళనకి దిగిన రైతులు మహబూబాబాద్‌లో గ్రోమోర్ సెంటర్‌పై రాళ్ల దాడి చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. క్యూలో ఉన్నవారికి మధ్యాహ్నం తర్వాత యూరియా ఇస్తామన్న సిబ్బంది.. ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు గోదాంపై దాడి చేసి యూరియా బస్తాలు ఎత్తుకెళ్లారు. యూరియా స్టాక్ ఉన్నప్పటికీ విక్రయించలేదని రైతులు ఆరోపించారు. గ్రోమోర్ సెంటర్ ముందు కర్రలు వేసి నిప్పు పెట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు... యూరియా బస్తాలు తీసుకెళ్తున్న రైతులను అడ్డుకున్నారు.

# మీ బ్లడ్ గ్రూప్ తెలుసుకోండి



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 04 :**

నారాయణఖేల్ నియోజకవర్గం కంగ్టి మండలం లోని చౌకాన్ పల్లి గ్రామం లో గురువారం రోజు చౌకాన్ పల్లి యూత్ ఆద్వర్యం లో 'మీ బ్లడ్ గ్రూప్ తెలుసుకోండి' కార్యక్రమం జరిగింది. కంగ్టి పి ఎచ్ సి సిబ్బంది సహకారం తో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 50 పైగా గ్రామస్తులకు వారి బ్లడ్ గ్రూప్ (రక్త వర్గం) టెస్ట్ చేసి తెలియజేశారు. అలాగే గ్రామస్తులకు ఇతర వైద్య పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమం ని ఉద్దేశించి యూత్ లీడర్ బస్వరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూప్ తెలుసుకుని ఉండడం వలన ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సరైన మరియు సత్వర వైద్య సహాయం అందుతుందని తెలియజేశారు. అలాగే కంగ్టి పిఎచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ అందరూ తమ బ్లడ్ గ్రూప్ పట్ల అవగాహన కలిగి ఉండడానికి మరియు ఇతర ఆరోగ్య తనిఖీ లు చేయడానికి ఈ కార్యక్రమం జరుపుతున్నామని ఇందులో పాల్గొని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని చెప్పారు. అలాగే గ్రామ యువత తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించాలి అని ఏ చెడు అలవాట్లకు బానిసలు కాకూడదు అని వివరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామస్తులు గ్రామస్థాయి లో ఇటువంటి కార్యక్రమం జరపడం కొత్త అని, చాలా ఉపయోగ్యకరమైనది అని ఈ కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగమణి ఎ ఎన్ ఎమ్ కమల, సంగమ్మ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వినయ్ ఆశావర్కర్, నాగమణి అంగన్వాడీ టీచర్ సంగీత గ్రామ పెద్దలు సంతోష్ పాటిల్, విజయ్, గౌతమ్, హన్మంత్, శివ,చెన్నప్ప,బస్వారాజ్ యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేడు త్వరగా గణేశ్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించండి

**- దేశభక్తి ఇమిడి ఉన్న పండుగ గణేశ్ ఉత్సవాలు**

**- తప్పుడు సమాచారం నమ్మొద్దని కోరుతున్నా**

**- ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం చేసి స్ఫూర్తిదాయక సందేశమిద్దాం**

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**- మానకొండూరు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి**



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 04:**

ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవాలను జరుపుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. అందుల భాగంగా రేపు ఉదయం నుండే గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడం ద్వారా సమాజానికి కరీంనగర్ నుండి స్ఫూర్తిదాయకమైన సందేశం పంపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కరీంనగర్ లో శుక్రవారం గణేశ్ నిమజ్జన ఉత్సవాల నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కొద్దిసేపటి క్రితం మానకొండూరు చెరువును సందర్శించారు. మాజీ మేయర్ సునీల్ రావు, రెవిన్యూ, పోలీసు అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ ఏమన్నారంటే.... దేశవ్యాప్తంగా, ఇతర దేశాల్లోనూ హిందువులంతా శక్తివంతమైన పండుగ భావించే గణేశ్ ఉత్సవాలను ఘనంగా, భక్తియుత వాతావరణంలో నిర్వహిస్తున్నారు. గతంతో పోలిస్తే ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. చిన్న పిల్లలు కూడా వాళ్ల బస్తీల్లో గణేశ్ మండపాలను ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. చాలా మంది దీక్షలు తీసుకుంటున్నారు.





స్వామి వారికి పూజ చేస్తూ పది మందిని పూజల్లో పాల్గొనేలా చేస్తే మంచి జరుగుతుందనే నమ్మకం అందరిలో ఉంది. ఆనాడు బ్రిటీష్ వాళ్లను పారద్రోలేందుకు హిందువులను ఐక్యంగా ఉంచేందుకు బాలగంగాధర్ తిలక్ గణేశ్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. కొందరు పండుగల పట్ల సమాజంలో తప్పుడు ఆలోచనలు కలిగించడానికి దుష్ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి దేశభక్తితో ఇమిడి ఉన్న పండుగ గణేశ్ ఉత్సవాలు. కరీంనగర్ లో గత పదేళ్లుగా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జోత్సవం జరుపుకుంటున్నాం. ఈసారి కూడా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవంలో పాల్గొనాలి. పోలీసులు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గతంతో పోలిస్తే క్రేన్లు, స్విమ్మర్ల సంఖ్యను పెంచారు. పోయిన సారి జరిగిన



ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంచినీరు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గణేశ్ విగ్రహాలను తరలించే సమయంలో కరెంట్ వైర్లు, చెట్లు అడ్డు లేకుండా తొలగిస్తున్నారు. పోలీసులు ఎవరినీ ఇబ్బంది పెట్టరు. ఎక్కడైనా ఇబ్బంది కలిగితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప దయచేసి తప్పుడు సమాచారం ఎవరూ నమ్మవద్దని కోరుతున్నా. రేపు త్వరగా గణేశ్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలి. భక్తిశ్రద్ధలతో క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా చేసుకోవాలి.

# అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ గణనాథునికి అధికారుల ప్రశంసలు

**- పండుగలు శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలి**

**- మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4**

మంచిర్యాలు పండుగలు శాంతి యుత వాతావరణం లో జరుపుకోవాలనీ మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లో ని వంద ఫీట్ల రోడ్డు లో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఘనంగా శాలువలతో సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా, శాంతి యుత మార్గం లో నిర్వహించుకోవాలని అన్నారు. ఐక్యత తో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జ నోత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ , మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సామాజిక సేవలో ఆంజనేపుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం డైరెక్టర్ లు, స్థానిక సీఐ ,ఎస్సై, లు తదితరులు పాల్గొన్నారు



## పేద, మధ్యతరగతి, ఎంఎస్ ఎంఇ లు, వ్యవసాయ రంగానికి పన్ను భారాన్ని తగ్గించడం కోసం జీఎస్టీ లో సంస్కరణలు....

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 04:**



పేద , మధ్యతరగతి , ఎం ఎస్ ఎం ఇ లు, వ్యవసాయ రంగానికి పన్ను భారాన్ని తగ్గించడం కోసం జీఎస్టీ లో కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు చేపట్టిందని , జిఎస్టిలో పెను మార్పుల తో పేద మధ్యతరగతి వారిపై తగ్గి వారి జీవన ప్రమాణాలు మెరుగవ్వను న్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. భారత 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి జీఎస్టీ పై కీలక ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.జీఎస్టీ శ్లబుల మార్పు లతో సరుకుల ధరలు మరింత తగ్గి సామాన్యుడిపై భారం తగ్గి పోతుందన్నారు. ప్రధానంగా ఇప్పటివరకు ఉన్న 12, 28 శాతం స్లాబులలో ఉన్న వస్తువులను మిగిలిన స్లాబులలో కలపడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ప్రస్తుతం 12 శాతం స్లాబులలో ఉన్న 99 శాతం వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి మారాయని, 28 శాతం స్లాబులలో ఉన్న 90 శాతం వస్తువులు 18 శాతం స్లాబులోకి మారాయన్నారు. జీఎస్టీ చట్టం ప్రకారం పాన్ మసాలా, పొగాకు , ఆన్లైన్ గేమింగ్ లాంటి వస్తువులకు 40 శాతం పన్ను విధించారని తెలిపారు. ముఖ్యంగా ప్రజానీకానికి అవసరమయ్యే పలు నిత్యావసర వస్తువులు “ 0 “ శాతం జీఎస్టీలో కొనసాగానున్నాయని, ఆరోగ్యం, విద్య , ఆరోగ్య సంరక్షణ సేవలు ఔషధలు ఇకపై చౌకగా లభించనున్నాయని తెలిపారు .

## మరణించిన జీవిస్తున్నారు

**- నేత్రదానం తో ఇద్దరు అందుల జీవితంలో వెలుతురు**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4**

బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తి వాస్తవ్యులు డోలి కృష్ణమూర్తి గురువారం ఉదయం సికింద్రాబాద్ బృందావన్ కాలనీ లో అనారోగ్యంతో మరణించగా జనహిత సభ్యులు డోలి సుకుమార్ వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం కొరకు వివరించగా వారి కుటుంబ సభ్యులు భార్య డోలి పుష్ప, కుమారులు నాగేంద్ర ప్రసాద్, సాయికృష్ణ పుట్టెడు దుఃఖం లోని నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం కి అంగీకరించడంతో డోలి సుధీర్ పర్యవేక్షణ లో సదశయా ఫౌండేషన్ వారి సహకారంతో వాసన్ ఐ బ్యాంక్ సిబ్బంది నేత్రాలని స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ నేత్రదాత డోలి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు డోలి సుకుమార్ డోలి సుధీర్ లని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ.వి.ఎం.ల భద్రత దిశగా పటిష్టమైన చర్యలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4**



జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల ఈ.వి.ఎం. గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ.వి.ఎం. గోదాము వద్ద భద్రత సిబ్బందితో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సి. సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రామచందర్, సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లు

# బీఆర్ఎస్ కు దోచిపెడతారు?

- మీ వ్యాపారాలకు రాజకీయాలను వాడుకుంటారు
- రాజకీయ నాయకులయ్యాక మాలాంటి వాళ్లను ఓడించాలని చూస్తారు
- ఒక్కో కటింగ్ మిషన్ షాపు నుండి సభ్యత్వం పేరుతో రూ.10 నుండి రూ.50 లక్షలు వసూలు చేశారు?
- ఆ సొమ్మును ఏం చేశారు?
- వసూలు చేసిన పైసల లెక్కలన్నీ తీస్తా
- సమాజానికి పనికొచ్చే సేవ చేయరా?
- నాపై నిందలేసినా ఖండించరా?
- చైనాతో సంబంధాలు మెరుగుపర్చినా మోదీకి థ్యాంక్స్ చెప్పరా?
- భయపడుతూ ఎన్నాళ్లు వ్యాపారం చేస్తారు
- స్వేచ్ఛగా వ్యాపారం చేసే పరిస్థితిని నేను కల్పిస్తా
- సమాజానికి సేవ చేయండి
- గ్రానైట్ వ్యాపారుల ఎదుట కేంద్ర మంత్రి బండి సంజయ్ నర్మగర్భ వ్యాఖ్యలు
- ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు
- మోదీ చైనా పర్యటనతో మా వ్యాపార సంబంధాలు మెరుగవుతాయన్న గ్రానైట్ వ్యాపారులు
- సమాజానికి సేవ చేస్తామని చెప్పిన సంఘం నేతలు
- అధికారులకు సహకరించాలని కోరిన బండి సంజయ్






**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 04:**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని గ్రానైట్ అసోషియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదని అన్నారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ గురువారం రోజున తొలుత మానకొండూరు చెరువు వద్దకు వచ్చారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డారు. ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారు. ఆ వెంటనే సంజయ్ స్పందిస్తూ “మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు.”అని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ఈ సందర్భంగా సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు. “ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తిన్పించలేదు కదా. కానీ బయట మాత్రం కొందరు నాకు 700 కోట్ల రూపాయలు ఇచ్చానని నిందలేస్తుంటే మీ అసోసియేషన్ కనీసం ఖండించలేదు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నరు. కానీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు.”అని వ్యాఖ్యానించారు. ఆ తరువాత అక్కడి నుండి చింతకుంట చెరువు వద్దకు వచ్చి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతుండగా మల్లిఖార్జున మధుతో కలిసి కొందరు గ్రానైట్ వ్యాపారులు అక్కడిక వచ్చారు. మళ్లీ వాళ్లను ఉద్దేశించి “గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ. 300 కోట్లకు మించి లేదు. బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణాల నుండి సభ్యత్వం పేరుతో ఒక్కో దుకాణం నుండి రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా గ్రానైట్ అసోసియేషన్ వసూలు చేసింది. దాదాపు 350 నుండి 500 షాపుల దాకా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉంది. మరి ఆ సొమ్మును ఏం చేశారు? సమాజానికి ఏమైనా సేవ చేశారా? గణేశ్ పండుగ సందర్భంగా గల్లీగల్లీలో గణేష్ మండపాలు పెడతారు. కనీసం తట్టెడు మట్టి పోశారా? కరెంట్ బిల్లులైనా కట్టారా? అధికారులు, పోలీసులు సొంతంగా ఖర్చు పెట్టుకుని తిండి తింటూ రాత్రింబవళ్లు డ్యూటీ చేస్తారు. అట్లాంటి వాళ్లకు భోజన, మంచి నీళ్ల సదుపాయాలైనా కల్పించారా? అవేమీ చేయరు. మరి వసూలు చేసిన కోట్ల రూపాయలను ఏం చేశారు? తీస్తా... ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటకు తీస్తా...”అని అన్నారు. దీంతో ఖంగుతిన్న దీంతో ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసియేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ ముందుకు సాగారు.

# విద్యారంగ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4**

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ జ్యోత్స్న తో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య వ్యవస్థ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో తాండూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఎస్.టి. సంక్షేమ వసతి గృహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. అనంతరం తాండూర్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జనానికి పెద్ద చెరువు ప్రాంతంలో జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ జ్యోత్స్న, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. వినాయక శోభాయాత్ర అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం ప్రాంతంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రంలోని ఐ.బి. ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండలిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన ప్రాంతంలో లైట్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండళ్లు రిజిస్ట్రేషన్ అయిన ప్రకారం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులకు తావు లేకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మండళ్ల నిర్వాహకులు మార్గదర్శకాలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో మహిళా అధికారి

**- 20వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**నల్లగొండ,సెప్టెంబరు4( వెలుతురు):**



రూ.20 వేలు లంచం తీసుకుంటూ నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీలో నూతన సభ్యులను చేర్చుకునేందుకు వీలుగా అనుమతిచ్చేందుకు ఆమె లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. నగదును రికవరీ చేసుకున్న పోలీసులు, ఆమెపై కేసు నమోదు చేశారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆమె నివాసంలో కూడా సోదాలు చేపట్టారు. శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నారు. అయితే వేలకు వేలు జీతాలు తీసుకుంటున్నా అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పనికోసం వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు జిల్లా మత్స్య శాఖ అధికారి. ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీ-లో కొత్త సభ్యుల పేర్ల నమోదుకు అవకాశం కల్పించడం కోసం ఓ వ్యక్తి దగ్గర లంచం డిమాండ్ చేశారు చరిత రెడ్డి. ఈ క్రమంలో గురువారం బాధితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చరిత రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు.

# 22నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

**- ఘనంగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయం: ఆనం**



**విజయవాడ,సెప్టెంబరు4( వెలుతురు):**
దసరాశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 22 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. 11 రోజుల పాటు- 11 అలంకారాల్లో దుర్గమ్మ వారు దర్శనమివ్వనున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఇంద్రకీలాద్రి దిగువనున్న జమ్మిదొడ్డిలోని దుర్గ గుడి ఈవో కార్యాలయంలో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అమ్మవారి దర్శనార్థం లక్షలాది మంది భక్తులు ఇంద్రకీలాద్రికి తరలి వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు- పేర్కొన్నారు. ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది తలెత్తకుండా దుర్గమ్మ వారి దర్శనం సాఫీగా అయ్యేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేస్తున్నామని వెల్లడించారు. అందులో భాగంగా త్వరలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. వారి సలహాలు, సూచనలతో భక్తులు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్, దుర్గ గుడి ఈవో శీను నాయక్‌తోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. దసరా నవరాత్రుల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల్ల నుంచే కాకుండా.. వివిధ రాష్ట్రాల్ల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి రానున్నారు. అలా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటు-వంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

# జిఎస్టీ సంస్కరణలతో పేదలకు ఊరట

**- దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షాతిరేకాలు**

**- మీడియాతో బిజెపి అధ్యక్షుడు మాధవ్**

**మచిలీపట్నం,సెప్టెంబరు4( వెలుతురు):**
నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడంతో దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. గురువారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళుతుందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్య తరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. దీని వల్ల చిరు వ్యాపారులు, రైతులకు ఎంతో ఊరట లభించనుందని చెప్పారు. బందరులో తొలి జనసంఘ్ సమావేశం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మచిలీపట్నం బిజేపీ బలంగా ఉన్న ప్రాంతమని.. అందువల్ల మనం శక్తి ప్రదర్శించే సమయం ఆసన్నమైందన్నారు. విదేశీ కూల్ డ్రింక్స్ బహిష్కరించి.. బందరు బాదం మిల్క్ తాగాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా స్వదేశీ ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలంటూ ప్రజలను ఆయన అప్రమత్తం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకుంటు-ందని.. ఆందోళ చెందవద్దంటూ వారికి ఆయన హామీ ఇచ్చారు. అలాగే మచిలీపట్నం రోల్డ్ గోల్డ్ వస్తువుల మార్కెటింగ్‌కు ఈ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజమండ్రిలో మాట్లాడుతూ..జీఎస్టీ తగ్గించటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రూ. 48 వేల కోట్ల బారం పడుతుందన్నారు. యూరియా సరఫరాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు ఉంటే తాము వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. యూరియా అంశంలో వైసీపీ నేతలు దోపిడీ దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కలిసేందుకు వీఐపీ పాసులు జారీ చేసే దుస్థితికి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ దిగజారారంటూ వ్యంగ్యంగా అన్నారు. ప్రదాని మోదీ తల్లిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రైవేటీకరణ ఆందోళనలు సరికాదు

**- విశాఖ ఉక్కు ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తాం**

**- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ**



**ఏలూరు,సెప్టెంబరు4( వెలుతురు):**
విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నష్టాల బారి నుంచి లాభాల బాట పట్టించేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ అనవసర ఆందోళనకు దిగడం సరికాదన్నారు. అలా అయితే నిధులు ఇచ్చి ఎందుకు కాపాడుతామని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ చేస్తారంటూ పార్టీల నాయకులు అర్థంలేని ఆరోపణలు మానుకోవాలన్నారు. కేంద్రం రూ.11,500 కోట్లు- ఇచ్చింది నష్టాల్లో ఉన్న ప్లాంట్‌ను కాపాడేందుకే. స్టీల్ ఎ÷-లాంట్ భవిష్యత్ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలకు అందరూ సహకరించాలి. ఉక్కు పరిశ్రమ భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదు. కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకుల సహకారంతో ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తాం అని అన్నారు. పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవు. జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న సాహసోపేత నిర్ణయంతో విప్లవాత్మక మార్పులు వస్తాయి. సాధారణ ప్రజల జీవన స్థితిగతుల్లో సమూల మార్పులు రానున్నాయి. రెండు స్లాబ్‌లతో రానున్న రోజుల్లో మరింత వెసులుబాటు- కలగనుంది. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వేలు, జాతీయరహదారులపై ప్రత్యేక దృష్టి సారించాం. 165వ జాతీయ రహదారి విస్తరణకు రూ.3,200 కోట్లతో డీపీఆర్ సిద్ధమైంది. త్వరలో నరసాపురం - చెన్నై వందే భారత్ రైలు ప్రారంభం కానుంది. నరసాపురం - అరుణాచలం ఎక్స్‌ప్రెస్‌ను రెగ్యులరైజ్ చేస్తాం. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా కలెక్టరేట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని శ్రీనివాసవర్మ తెలిపారు.

# శోభాయాత్రలో గణనాధులు


**- భారీ బందోబస్తు నడుమ శోభాయాత్రలు.**

**- జిల్లాలో నేడు రేపు గణనాథుల నిమజ్జనాలే**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4**



మంచిర్యాల జిల్లాలో వినాయక చవితి మొదలుకొని మూడు రోజుల నుండి వినాయక నిమజ్జనాలు శోభయాత్రలు నిర్వహిస్తున్నారు. వినాయక నిమజ్జనంలో నేడు రేపు అతి భారీ సంఖ్యలో నిమజ్జనాలు





శోభాయాత్ర నిర్వహించనున్నట్లు మున్సిపాలిటీ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, జిల్లా కలెక్టర్ నిమజ్జన స్థానాలను అటు పోలీస్ శాఖ సిపి పరిశీలిస్తున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ ఆఫ్ పోలీస్, జిల్లా కలెక్టర్ తెలిపారు శోభాయాత్రలో గణనాధులు వినాయక నిమజ్జనం సమయంలో ఊరేగింపులో పాల్గొనే వినాయక విగ్రహాలు. ఈ ఊరేగింపులు



డప్పు వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, భక్తి నిండిన వాతావరణంతో సందడిగా ఉంటాయి. ఇక్కడ గణనాధులు అంటే వినాయక నిమజ్జనం కోసం ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను సూచిస్తుంది. వినాయక విగ్రహాలను గంగమ్మ చెంతకు తీసుకువెళ్లే ఊరేగింపును శోభాయాత్ర అంటారు. ఈ ఊరేగింపులో డప్పు వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు గణనాధుడు ప్రధానంగా ఉంటుంది. వినాయక చవితి పండుగ ముగింపు దశలో విగ్రహాలను గంగలో నిమజ్జనం చేయడానికి ఈ శోభాయాత్ర చేస్తారు. సంక్షిప్తంగా, శోభాయాత్రలో గణనాధులు అనే పదం వినాయక నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే వినాయక విగ్రహాలను సూచిస్తుంది, అవి ఊరేగింపులో కేంద్రంగా ఉంటాయని పారిశుద్ధ కార్మికులు, పోలీసు యంత్రాంగం రెవెన్యూ సిబ్బంది అధిక సంఖ్యలో గణేష్ పాల్గొంటారని భక్తులు ఎలాంటి నిర్లక్ష్యం వాయించవకూడదని జిల్లా కలెక్టర్ సూచించారు.

# వెలుతురు ఉండగానే గణేష్ నిమజ్జనాన్ని పూర్తి చేసుకోవాలి.

**నిఘా నీడలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర**

**తాండూర్, మంచిర్యాల, గోదావరిఖని గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జననం జరిగే, శోభయాత్ర రూట్ ప్రదేశాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.**







**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4**
గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ లో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. తాండూర్ పెద్ద చెరువు వద్ద, మంచిర్యాల పట్టణం లో నిమజ్జన శోభా యాత్ర జరిగే రూట్, పెద్దపల్లి జోన్ పరిధిలో గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జనం పాయింట్ ను పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... మంచిర్యాల జోన్ పరిధిలో వినాయక నిమజ్జనం, శోభయాత్ర బందోబస్తు గురించి ఏసీపీలు -03 సీఐ/ ఆర్ ఐ లు -11,ఎస్ఐ /ఆర్ ఎస్ఐ లు ౨28, ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు -175, హెూంగార్డ్స్ 65, ఏఆర్,స్పెషల్ పార్టీ సిబ్బంది-30, ట్రాఫిక్ సిబ్బంది, NSS, NCC క్యాడెట్లు -40 మంది, పెద్దపల్లి జోన్ పరిధిలో ఏసీపీలు -03 సీఐ/ ఆర్ ఐ లు -08,ఎస్ఐ /ఆర్ ఎస్ఐ లు -24, ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు -180, హెూంగార్డ్స్ - 32 ఏఆర్,స్పెషల్ పార్టీ సిబ్బంది-30, ట్రాఫిక్ సిబ్బంది, NSS, NCC క్యాడెట్లు -40, S&pc సిబ్బంది 100 మంది తో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల జోన్ పరిధిలో 2334 పెద్దపల్లి జోన్ పరిధిలో 2524 మొత్తం 4858 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అట్టి విగ్రహాలను ప్రధానంగా కమీషనరేట్ పరిధిలో 47 నిమజ్జన ప్రాంతాలు అందులో మంచిర్యాల జోన్ లో ఎక్కువ విగ్రహాలు రాయపట్నం బ్రిడ్జి గూడెం, గోదావరి పుష్కర ఘాట్ లక్షట్ పేట్, గౌతమేశ్వర టెంపుల్ మంచిర్యాల, ఇంటెక్ వెల్ సీతారాంపల్లి, ఇందారం, గోదావరి బ్రిడ్జి, పెద్ద చెరువు చెన్నూర్, పోచమ్మ చెరువు బెల్లంపల్లి అదేవిదంగా పెద్దపల్లి జోన్ లో గోదావరి బ్రిడ్జ్, మంథని గోదావరి వద్ద, పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ చేరువు లలో నిమజ్జనం చేయడం జరుగుతుందని పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఫ్లాట్ ఫామ్స్, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించడం జరుగుతుందని ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తాండూర్ మండల కేంద్రంలోని ఐ.బి. ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మండలిని సందర్శించి సీపీ, కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. సీపీ, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ, ఎస్ఐ లు, ఇతర ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనలు శాంతియుతంగా జరుపుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4**
వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా శోభయాత్ర నిర్వహించే రూట్ మాప్, ఇతర ఏర్పాట్లను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ, డి. సి. పి. ఎ. భాస్కర్, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు.



నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ, పోలీస్, రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా సంబంధిత శాఖల అధికారులతో




సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అనంతరం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్, మంచిర్యాల డి సి పి, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు లతో కలిసి జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన పై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వినాయక శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క ఘాటి

### గ్లింప్స్‌ను పంచుకున్న ప్రభాస్




అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన సినిమా 'ఘాటి' ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా ఈనెల 5న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా రిలీజ్ గ్లింప్స్ విడుదలైంది. అగ్రకథానాయకుడు ప్రభాస్ దీన్ని పంచుకున్నారు. 'వాళ్లు ఊరుకోరు, వీళ్లు ఊరుకోరు, అంటే నేను ఊరుకోను..' అంటూ సీరియస్ డైలాగుతో పవర్‌ఫుల్ పాత్రలో అనుష్క కనిపించారు. అనుష్క లీడ్ రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఒడిశా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ఘాటి' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటిస్తున్న సినిమా కావడంతో.. మొదటి నుంచి 'ఘాటి'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్, -ట్రైలర్.. అనుష్క చేయబోయే విధ్వంసానికి శాంపిల్‌గా ఉండగా.. లే-టె-స్ట్‌గా ప్రభాస్ చేతుల మీదుగా విడుదల అయిన రిలీజ్ -ట్రైలర్ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ రిలీజ్ -ట్రైలర్‌ను సోషల్ మీడియా ఖాతా ద్వారా రిలీజ్ చేశాడు డార్లింగ్. ఇక ఈ రిలీజ్ ట్రైలర్ మాత్రం అదిరిపోయిందనే చెప్పాలి. అనుష్క చేయబోయే ఊచకోతకు గూస్‌బంప్స్ గ్యారెంటీ అనేలా ఉంది. స్వీటీ-చేసిన యాక్షన్ సినిమాకే హైలెట్‌గా నిలిచేలా ఉంది. సూపర్బ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సాగిన రిలీజ్ -ట్రైలర్‌లో అనుష్క పర్ఫామెన్స్ మామూలుగా లేదు. శీలావతిగా ఆమె చేసిన పోరాట సన్నివేశాలు -ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈసారి దర్శకుడు క్రిష్ ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో అనుష్కతో ఊచకోత చేయించినట్టు-గా ఉంది. అనుష్క ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ముందే రానని చెప్పినప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పటికే రానాతో ఫోన్ కాల్‌లో మాట్లాడిన స్వీటికి ఇప్పుడు ప్రభాస్ రిలీజ్ -ట్రైలర్ లాంచ్ చేయడం సినిమాకు మంచి బజ్ జనరేట్ అయ్యేలా చేసింది. దీంతో.. ఘాటి రాక కోసం ఎదురు చూస్తున్నారు అభిమానులు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం థియేటర్లోకి రానుండగా.. ఇంకొన్ని గంటల్లో తెరపై శీలావతి ఊచకోతను చూడబోతున్నాం. ఈ సినిమాలో అనుష్క పాత్ర అరుంధతికి మించి ఉంటు-ందనే టాక్ అయితే గట్టిగా వినిపిస్తోంది. గతంలో క్రిష్ దర్శకత్వంలో వేదం అనే సినిమాలో నటించారు అనుష్క. ఆ సినిమాలో సరోజ పాత్ర లాగే, ఇప్పుడు 'ఘాటి'లో షీలావతి పాత్ర ప్రత్యేకంగా ఎప్పటికి ప్రేక్షకులకు గుర్తుండిపోయేలా ఉంటుందనే అంచనాలున్నాయి.


## ఆంధ్రాకింగ్ తాలూకా...రామ్

టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్నతాజా ప్రాజెక్ట్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన -టైటిల్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. కాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ లాంచ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను సెప్టెంబర్ 8న లాంచ్ చేయబోతున్నారు.





## అల్లరి నరేశ్ .. ఆల్కహాల్ టీజర్ విడుదల

అల్లరి నరేశ్ నటిస్తున్న తాజా సినిమా ఆల్కహాల్ . రుహానీ శర్మ కథానాయిక. మెహర్ తేజ్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. వచ్చే ఏడాది జనవరి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సత్య, నిహారిక ఎన్ఎమ్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. 'ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీ-జర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీ-జర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటు-డిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో సత్య సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు- కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో కాస్త క్యూరియాసిటీ-ని పెంచుతుందనే చెప్పాలి. సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. నూతన సంవత్సర కానుకగా జనవరి 1, 2026న 'ఆల్కహాల్' విడుదల కానుంది.




## అమెజాన్ ప్రైమ్‌లో 11నుంచి కూలీ

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం 'కూలీ'. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పర్వాలేదనిపించింది. ముఖ్యంగా రజనీ, నాగార్జున, సౌబిన్ షాహిర్‌ల నటన, లోకేశ్ టేకింగ్ మెప్పించింది. ఈ క్రమంలో 'కూలీ' మూవీ ఓటీటీ-ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ-వేదిక అమెజాన్‌ప్రైమ్ వీడియోలో సెప్టెంబరు 11వ తేదీ నుంచి 'కూలీ' చిత్రం ఓటీ-టీ-లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ అమెజాన్ సరికొత్త పోస్టర్‌ను పంచుకుంది. కథేంటంటే.. కింగ్‌పిన్ లాజిస్టిక్స్ అధినేత సైమన్ (నాగార్జు) శక్తిమంతమైన డాన్. ప్రభుత్వం నుంచి వైజాగ్ పోర్టును 99ఏళ్లకు లీజుకు తీసుకుని అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుంటాడు. అక్కడ ప్రతి దాన్ని నియంత్రించే వ్యక్తి దయాల్ (సౌబిన్ షాహిర్). సైమన్‌కు అతను నమ్మిన బంటు-. పోర్టులో జరిగే వ్యవహారాన్ని ఎవరు బయట పెట్టాలని చూసినా.. వాళ్లని వెతికి పట్టు-కుని అక్కడికక్కడే ప్రాణం తీసేస్తుంటాడు. అలా అంతం చేసిన వారి శవాల్ని సాక్ష్యాధారాల్లేకుండా మాయం చేయడం సైమన్ ముఠాకు ఓ సవాల్‌గా మారుతుంది. సరిగ్గా అప్పుడే రాజశేఖర్ (సత్యరాజ్) కనిపెట్టిన మొబైల్ క్రిమేటర్ కుర్చీ గురించి తెలుస్తుంది. దాని ప్రత్యేకత గురించి తెలుసుకున్న సైమన్.. తన నేరాల్ని కప్పిపుచ్చేందుకు రాజశేఖర్‌ను తనతో కలిసి పని చేయమని కోరతాడు. లేదంటే అతని ముగ్గురు కూతుర్లను చంపేస్తానని బెదిరిస్తాడు. దీంతో తప్పక ఆ పని చేసేందుకు కూతురు ప్రీతి (శ్రుతిహాసన్)తో కలిసి రంగంలోకి దిగుతాడు. కానీ, అంతలోనే అనూహ్యంగా రాజశేఖర్ హత్యకు గురవుతాడు. దీంతో ఆ హత్యకు కారణమైన వాళ్లను వెదికి పట్టుకోవడంలో కథ ఆసక్తికగా మారుతుంది.




## నెట్‌ఫ్లిక్స్‌లో శ్రద్ధా శ్రీనాథ్ కొత్త వెబ్ సిరీస్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ ది గేమ్: యూ నెవర్ ప్లే అలోన్. ఈ సిరీస్‌కు రాజేష్ ఎం. సెల్వా దర్శకత్వం వహిస్తుండగా.. సంతోష్ ప్రతాప్, చాందిని, శ్యామ హరిణి, బాలా హసన్, సుభాష్ సెల్వం, వివియా సంత, ధీరజ్, మరియు హేమ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్ నిర్మిస్తుంది. తాజాగా ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ వెబ్ సిరీస్ అక్టోబర్ 2, 2025 నుంచి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది.ఈ సిరీస్ ఒక గేమ్ డెవలపర్ జీవితం చుట్టూ తిరుగుతుంది. శ్రద్ధా శ్రీనాథ్ పోషించిన ఈ పాత్ర తనపై జరిగిన ఒక సామూహిక దాడి వెనుక ఉన్నవారిని కనిపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో ఆమెకు డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను, రహస్యాలను ఈ థ్రిల్లర్ సిరీస్ చూపిస్తుంది. ఈ సిరీస్ థ్రిల్లర్‌గా మాత్రమే కాకుండా, మనం నివసించే డిజిటల్ ప్రపంచం, రహస్యాలు, మరియు మారుతున్న సంబంధాలను కూడా ప్రతిబింబిస్తుంది.



## పరమ్ సుందరిలో జాన్వీ కపూర్

### విమర్శలపై క్లారిటీ ఇచ్చిన పవిత్రామీనన్

జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమాలో జాన్వీని తీసుకోవడంపై పలు విమర్శలు ఎదురైన సంగతి తెలిసిందే. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తంచేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్ ఓ వీడియో విడుదల చేయగా అది చర్చనీయాంశమైంది. తాజాగా ఆమె దీనిపై స్పష్టతనిచ్చారు. నేను నటిని కాదు.. గాయనిని.. జాన్వీకి వ్యతిరేకంగా ఒక మలయాళ నటి విమర్శలు చేసింది అనే వార్తల్లో నిజం లేదు. నేను చెప్పింది పూర్తిగా భిన్నమైన అంశం. ఇది వృత్తిపరమైన అసూయ కాదు. నిజాయితీగా చెప్పాలంటే నేను వేరొకరి నోటి దగ్గర తిండిని లాగేసుకొనే ప్రయత్నం చేయలేదు. నేను భాష గురించి మాత్రమే మాట్లాడాను. మరొక ప్రాంతానికి చెందిన వారు మలయాళం సరిగ్గా మాట్లాడలేరని చెప్పానంతే. జాన్వీ ఆ పాత్రకు న్యాయం చేసింది. నేను ఆమెను రెండుసార్లు కలిశాను. ఆమె వ్యక్తిగతంగానూ తెలుసు. సినీ ఇండస్ట్రీలో ఏ ప్రాంతం నుంచైనా నటీనటులను ఎంపిక చేసుకోవచ్చు. కాకపోతే ఇతర ప్రాంతాల నుంచి తీసుకున్నప్పుడు వారికి మన భాషను నేర్పించడానికి కోచ్‌ను నియమించుకోవాలి. అలా నియమించడం వల్ల నష్టం లేదు కదా..' అని చెప్పారు. ఇక ఈ వివాదంపై జాన్వీకపూర్ గతంలోనే స్పందించిన విషయం తెలిసిందే. 'నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతిపై నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని. 'పరమ్ సుందరి'లో నేను మలయాళ అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా' అని తెలిపారు. కేరళ యువతి, ఢిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. ఈ సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకువచ్చింది.



# మరోమారు పెరిగిన బంగారం ధరలు



**హైదరాబాద్,సెప్టెంబర్4( వెలుతురు):**
దేశీయంగా బంగారం ధర ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 4) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 06, 980కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 98, 060కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు- 10 గ్రాములకు రూ. 1, 07, 130కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 98, 210కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 06, 980కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు- రూ. 98, 060కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లు స్వల్పంగా అటుఇటుగా ఉన్నాయి.

# సుప్రీంలో పిన్నెల్లి సోదరులకు ఊరట

**- అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ**




**న్యూఢిల్లీ,సెప్టెంబర్4( వెలుతురు):**
వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలకు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. తెలుగుదేశం పార్టీ నేతల హత్య కేసులో వారిని అరెస్ట్ చేయకుండా న్యాయస్థానం మధ్యంతర రక్షణ కల్పించింది. టీడీపీ నేతలు వేంకటేశ్వరావు, కోటేశ్వరావుల హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేశారు పిన్నెల్లి సోదరులు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీ-సులు జారీచేసింది సుప్రీం ధర్మాసనం. తదుపరి విచారణను మూడు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది. అంతవరకూ వారిని అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ కల్పించింది.

# మరోమారు భారీగా డ్రగ్స్ పట్టివేత

**- డ్రగ్స్ పెడ్లర్లతో పాటు 8మంది ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్**

**హైదరాబాద్,సెప్టెంబర్4( వెలుతురు):**
నగరంలో భారీ డ్రగ్ ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు .. డ్రగ్స్ సేవిస్తున్న పది మందిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌అదుపులోకి తీసుకుంది. ఇద్దరు పెడ్లర్లతో పాటు- 8 మంది ట్రాన్స్‌జెండర్ (గే) కన్స్యూమర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పెడ్లర్ల నుంచి వంద గ్రాముల ఎండీ ఎంఎస్ స్వాధీనం చేసుకున్నారు.ఓ యాప్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నట్లు- గుర్తించారు. ఇందులో ట్రాన్స్‌జెండర్లు (గే) సైతం ఉన్నట్లు- గుర్తించిన పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ నపుంసకులకు డ్రగ్స్ స్లపై చేసిన నైజీరియన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం పది మందిని అదుపులోకి తీసుకోగా.. అందులో 8 మంది గే లే ఉండటం గమనార్హం. నేటితరం యువతతో పాటు- పాఠశాల విద్యార్థుల్లోనూ మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వీటిని అరికట్టడానికి కేంద్రం, రాష్ట్రాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. తాజాగా ఈ జాబితాలో 'గే' లు సైతం చేరడం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ నిరోధక చట్టాలను పదును తేల్చడం, శిక్షల పెంపుతో పాటు- పోలీస్, కస్టమ్స్, ఎ-క్సై-÷-సజ్ తదితర విభాగాల సమన్వయంతో సమష్టి కార్యాచరణ చేపడుతున్నాయి. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించడం, జాతీయ డీ-ఎడిక్షన్ హెల్ప్‌లైన్ (14446) తీసుకురావడంతో పాటు- 'నశా ముక్త్ భారత్' వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. మాదక ముఠాల పనిపట్టడానికి ఏపీ పోలీస్ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు- చేశారు. డ్రగ్స్‌వల్ల వాటిల్లే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, బాధితులకు అండగా నిలవడం వంటి వాటికీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే, వీటితోపాటు- యువత డ్రగ్స్‌ను కోరుకోవడానికి కారణమవుతున్న సామాజిక, మానసిక అంశాలపై లోతైన అవగాహన అవసరం.

# యూరియా కొరతపై ఆందోళన

**- మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి**


**సిద్దిపేట,సెప్టెంబర్4( వెలుతురు):**
రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. ఒక్క బస్తా యూరియా కోసం రైతులు పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. సరఫరాపై ప్రభుత్వం చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు.. కుస్తీలు పడుతున్నారు. అయినా యూరియ లభించకపోవడంతో ఆందోళనలకు దిగుతున్నారు. ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో యూరియా కొరత తీర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని రైతులు ముట్టడించారు. రైతులను పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు మధ్య తోపులాట చోటు- చేసుకుంది. క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# స్కూలు బస్సు కిందపడి చిన్నారి మృతి


**నల్గొండ,సెప్టెంబర్4( వెలుతురు):**
నల్గొండలో విషాదం చోటు-చేసుకుంది. స్కూల్ బస్సు కిందపడి ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారి మృతిచెందింది. దేవరకొండ రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతిచెందిన బాలికను జస్మిత (4)గా గుర్తించారు. బస్సును డ్రైవర్ రివర్స్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్రగాయాలపాలైన చిన్నారిని పాఠశాల సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. అప్పటికే మృతిచెందినట్లు- నిర్ధరించారు. దీంతో బాలిక తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# "రజాకార్లు"

**చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ కాలంలో...**




దేశం మొత్తం తెల్లదొరల పాలనలో అరాచకాలకు గురైతే, హైదరాబాద్ సంస్థానం నిజాముల రాక్షసపాలన కొనసాగింది. ఖాసిం రజ్వీ నరరూప రాక్షసుడు. నిజాంకు అత్యంత సన్నిహితుడు నిజాం అనుమతితో ప్రైవేట్ సైన్యం రజాకార్ వ్యవస్థను స్థాపించాడు.. అసలు రజాకార్ అంటే సేవకుడు అని అర్ధం.. కానీ, హంతకులు, దోపిడిదారులు, అత్యాచారాలు చేసేవారిగా దానర్థం మార్చేశారు.. హైదరాబాద్ సంస్థానాన్ని ఇస్లామిక్ దేశంగా మారుస్తానని శపథం చేసినవాడు రజ్వీ.. ఇప్పుడున్న యం.ఐ.యం(MIM) పార్టీకి రెండవ అధ్యక్షుడు. హిందూ ద్వేషి.. ప్రజల ధన మాన ప్రాణాలతో ఆటలాడినవాడు.. భూస్వాములకు,




జాగీర్దారులకు, జమీందారులకు మద్దతుగా రజాకారులను పంపేవాడు.. రజాకారులు పల్లెలపైబడి దోచుకుతినేవారు.. ఎదురుతిరిగిన వారిని కాల్చి, కత్తులు బరిసెలతో పొడిచి చంపేవారు. మహిళలను వివస్త్రులను చేసి బతుకమ్మ లాడించేవారు. మానభంగాలు చేసేవారు. రజాకారుల నెదిరించి వేలాదిమంది అమరులయ్యారు.. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు..

Part-3

నిజాం రాజులు హైదరాబాద్ ను స్వతంత్రంగ రాజ్యంగా ప్రకటించుకున్నారు.తరువాత బ్రిటిష్ పాలకులకు కప్పం కడుతూ సామంత రాజులుగా కొనసాగారు. నిజాంలు పరిపాలనా సౌలభ్యం కోసం అనేక కట్టడాలు,అద్భుతమైన నిర్మాణాలు చేపట్టారు. వ్యవసాయ భూములకు కొంతమేరకు సాగునీటి సౌకర్యం కల్పించారు, సైనిక రంగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సొంతంగా కరెన్సీని ప్రవేశపెట్టారు. ఉస్మానియా సిక్కా.. అర్ధణా ముడుపైసలు,అణా అంటే ఆరు పైసలు,చారాణా..ఆఠాణా గురించి మీరు వినే ఉంటారు..ఇప్పటికీ తెలంగాణలో చారాణా, ఆఠాణా అంటూనే ఉంటాం. నిజాం పాలనాపరంగా ఎన్ని సంస్కరణలు చేసినా, నియంతృత్వపు రాజరికాన్నికూడా అంతే మోతాదులో పెంచి పోషించాడు. దొరలు,దేశ్ ముఖ్ లు,జాగీర్దార్లు,పెత్తందార్లు,పటేల్ లకు పెత్తనాన్ని అప్పగించాడు. వారినుంచి కప్పం వసూలు చేస్తూ వారికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాడు. దాంతో వారి ఆగడాలకు హద్దు లేకుండాపోయింది. నిజాం బ్రిటిష్ వారికి సామంతుడైతే,నిజాంకు వీళ్ళు సామంతులై అరాచకాలు చేసి, సామాన్య ప్రజలను దోచుకున్నారు..



Part-4 రేపు..

**(రేపటినుండి రజాకార్ల అరాచకాల గురించి)**

# కవిత సస్పెన్షన్ సరైనదే

**- కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా**

**- హరీష్ రావుపై విమర్శలు అనుచితం: పద్మాదేవేందర్**

**మెదక్,సెప్టెంబర్4( వెలుతురు):**
ఎమ్మెల్సీ కవిత విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసి కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు అని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. గత రెండు, మూడు రోజులుగా కవిత మాట్లాడుతున్న మాటలు చూస్తున్నాం. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కవిత తన తీరుతో పార్టీ కి ఎంతో నష్టం చేశారు. బీఆర్ఎస్‌కు సంపద లాంటి వ్యక్తి హరీష్ రావు.. ఆయనను బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేస్తే తెలంగాణకు నష్టం కాదా..? అని ఆమె ప్రశ్నించారు. కార్యకర్తగా, నేతగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో ఉండి పనులు చేసిన వ్యక్తి హరీష్ రావు. నాడు హరీష్ రావు పనితీరును పొగిడిన వారే నేడు ఆరోపణలు చేస్తున్నారు. వారికి ఎలా మనసు ఒప్పుతుందో అర్థం కావడం లేదు. ఈ-టె-ల రాజేందర్ పార్టీ నుండి వెళ్లిపోవడంలో హరీష్ రావు పాత్ర లేదు. కాళేశ్వరం ఎత్తిపోతల మీద శాసనసభలో హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారు. కవిత హరీష్ రావును టార్గెట్ చేసి మాట్లాడడం విడ్డూరంగా ఉందని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. పేగు బంధం కన్నా తనను నమ్ముకున్న కోట్లాది ప్రజలే, పార్టీ శ్రేణులు ముఖ్యమని కేసీఆర్ నిరూపించారు. పార్టీ తర్వాతే ఎవరైనా అని కేసీఆర్ సందేశం ఇచ్చారు. పార్టీ నుండి సస్పెండ్ అయినా కవిత మాటలు అర్థ రహితం.. తీవ్రంగా ఖండిస్తున్నాం. కవిత



వ్యాఖ్యలను తన విజ్ఞతకు వదిలేస్తున్నాం. ఇంకోసారి హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత పని చేస్తున్నారు. పార్టీ ఉంటె- ఎంత పోతే ఎంత అని కవిత మాట్లాడొచ్చా..? కవితనే కేసీఆర్‌కు మచ్చ తెచ్చిందని ప్రజలు భావించారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం గొప్పది అని పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో కాళేశ్వరంపై కాంగ్రెస్ డొల్లతనాన్ని హరీశ్‌రావు ఎండగట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాళ్లను ఆయన మొక్కారంటూ కవిత ఆరోపించడం బాధ కలిగించిందని తెలిపారు. హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. కవిత గతంలో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టినా పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదు. సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో ఆమె వెళ్తున్నారు. కేసీఆర్ కుమార్తెగా గౌరవాన్ని నిలుపుకోలేకపోయారు. కవిత తన గొయ్యి తానే తవ్వుకున్నారు' అని పద్మా దేవేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# డిఎస్సీలో 16వేలకు పైగా పోస్టుల భర్తీ

**- మంత్రులకు అల్పాహార విందులో లోకేశ్**

**- జిల్లాలో వైకాపా విమర్శలను తిప్పికొట్టాలని పిలుపు**

**అమరావతి,సెప్టెంబర్4( వెలుతురు):**
డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని లోకేశ్ విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని అల్పాహార విందు సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఏపీ కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులకు మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు. గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజక వర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు లోకేష్. జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు చేసే కుతంత్రాలను దీటుగా తిప్పి కొట్టాలని లోకేష్ పేర్కొన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు రాష్ట్రమంతా చూసిందని లోకేష్ గుర్తుచేశారు. కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో జగన్‌కు ఉన్న విభేదాలతోనే పార్టీలో ఇమడలేక, బయటకు రాలేక చాలా మంది వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటు-న్నారని మంత్రులు వివరించారు. అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీ-లో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా మంత్రుల మధ్య చర్చ జరిగినట్లు- సమాచారం.ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక



సంస్కరణ అని లోకేష్ ఉద్ఘాటించారు. సరళమైన వృద్ధి, ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తోందని తెలిపారు. ఈ మైలురాయి సంస్కరణలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని లోకేష్, మంత్రులు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, మ్యాప్‌లు, చార్టులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, వ్యాయామ పరికరాలపై జీఎస్టీ తగ్గింపులను విద్యా శాఖ మంత్రిగా ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని చెప్పుకొచ్చారు. విద్యపై కుటు-ంబాల భారాన్ని తగ్గించడంలో జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఇవి చాలా దోహదపడతాయని లోకేష్ నొక్కిచెప్పారు.అలాగే ఈ సమావేశంలో ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి లోకేష్, మంత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజాసంక్షేమం కోసం వారు విశేష కృషి చేశారని కొనియాడారు. తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని ప్రశంసించారు. ఎక్కడా రాజీపడని మనస్తత్వం అయ్యన్న పాత్రుడు సొంతమని కీర్తించారు. అయ్యన్న పాత్రుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నానని నారా లోకేష్, మంత్రులు పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com